WWW.KALAMNIGHA.COM

# కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ ఆదివారం 27 ఏప్రిల్ 2025

సంపుటి: 15, సంచిక: 20, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam



హైదరాబాద్‌లో జరుగుతున్న భారత్ సమ్మిట్‌లో భాగంగా ఏర్పాటైన ఎగ్జిబిషన్‌లో శనివారం చరఖాపై నూలు వడికిన రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

హైదరాబాద్ ఏప్రిల్ 26 (నిఘా న్యూస్)



మే ఐదున రూ.5413 కోట్లతో

## రోడ్డు ప్రాజెక్టులు ప్రారంభం

తెలంగాణలో పలు ప్రాజెక్ట్‌లకు కేంద్ర మంత్రి గడ్కరీ శంకుస్థాపన

వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

2



ఫామ్ హౌస్‌కే పరిమితమైన...

# బాహుబలి ప్రసంగంపై ఆసక్తి

నేడు వరంగల్‌లో బీఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక

భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు

25 లక్షల మంది వస్తారని పార్టీ వర్గాల అంచనా

కొత్త చరిత్ర సృష్టిస్తుందని అంటున్న కేటీఆర్

హైదరాబాద్ ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆదివార్ వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో జరుగనుంది. దీనికోసం బిఆర్ఎస్ భారీగా ఏర్పాట్లుచేసింది. దాదాపు 25 లక్షల మంది జనం వస్తారని అంచనా వేస్తున్నారు. అధికారం కోల్పోయాక, పార్లమెంటు ఎన్నికల్లో బొకబోర్లా పడ్డ తరవాత జరుగుతున్న సభ కావడంతో సర్వత్రా ..మిగతా 2లో



ఆధునిక మీడియాతో...

# మారిన రాజకీయం

## పాత తరం నాయకత్వం అంతరించి పోతుంది




ప్రజల సమస్యలు వినడంలో విఫలమైన నేతలు

పాదయాత్రతో సమస్యలు తెలుసుకోవడం నేర్చుకున్నాను

గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయి

భారత్ సమ్మిట్‌లో రాహుల్ ప్రసంగం

కొత్త తరాన్ని ప్రోత్సహించాలి, యువ నేతలను తయారు చేయాలి

హైదరాబాద్ ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయిందని తెలిపారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని రాహుల్ సూచించారు. దేశ సమస్యలు తెలుసుకునేందుకు కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశానన్నారు. పాదయాత్ర మొదలుపెట్టక ముందు ఆలోచించాను. మొదలుపెట్టాక వెనకడుగు వేయలేదని వివరించారు. హైదరాబాద్‌లో జరుగుతున్న భారత్ సమ్మిట్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్ర మొదలు పెట్టాక చాలా మంది నాతో కలిసి నడవటం మొదలు పెట్టారన్నారు. పాదయాత్రలో జనం సమస్యలు వినటం నేర్చుకున్నానని, ఇప్పుడు వారి సమస్యలు వినటంలో



నాయకులు విఫలమయ్యారని రాహుల్ గాంధీ వివరించారు. నిన్ననే భారత్ సమ్మిట్‌లో పాల్గొనాల్సి ఉన్నా, కశ్మీర్‌కు వెళ్లడం వల్ల రాలేకపోయానని తెలిపారు. పాతతరం నాయకత్వం అంతరించి పోయిందని, రాజకీయాల్లోకి కొత్త తరం రావాలని పిలుపు నిచ్చారు. కొత్త ..మిగతా 2లో



మత్స్యకారుల కోసం

# మరో పథకం

## ప్రారంభించిన బాబు

శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాలెంలో చంద్రబాబు పర్యటన

మత్స్యకారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న వైనం

విశాఖపట్నం ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): ఏపీలో మత్స్యకారుల సేవలో పథకాన్ని ప్రారంభించారు. దీనిపై సీఎం చంద్రబాబు ఎక్స్ లో స్పందించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీకి అనుగుణంగా మత్స్యకారులకు వేట విరామ కాలంలో అందించే ఆర్థిక సాయాన్ని పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గతంలో రూ.10 వేలుగా ఉన్న ఈ సహాయాన్ని రూ. 20 వేలకు పెంచామని, ఈ పథకం కింద నేడు 1,29,178 మంది మత్స్యకారులకు ఒక్కొక్కరికి రూ. 20 వేల చొప్పున మొత్తం రూ. 258.35 కోట్లను వారి ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన వెల్లడించారు. వేట నిషేధ సమయంలో ఆదాయం లేక మత్స్యకారులు పడే ఇబ్బందులను తాను ప్రత్యక్షంగా చూశానని, వారి కష్టాలను దృష్టిలో ఉంచుకొనే ఈ సాయాన్ని రెట్టింపు చేయాలని నిర్ణయించినట్లు చంద్రబాబు తెలిపారు. కష్టపడి ..మిగతా 2లో



వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్

# అంత్యక్రియలు

హాజరైన ట్రంప్, భారత రాష్ట్రపతి కేంద్ర మంత్రులు

ట్రంప్‌తో భేటీ అయిన ఉక్రెయిన్ అధ్యక్షులు


న్యూఢిల్లీ ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): వాటికన్ సిటీలోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు అత్యంత భక్తిశ్రద్ధలతో, లక్షలాది మంది ప్రజల సమక్షంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఐక్యరాజ్యసమితి చీఫ్, యూరోపియన్ యూనియన్ నేతలు, బ్రిటన్ యువరాజు విలియం, స్పెయిన్ రాజకుటుంబ సభ్యులు సహా పలువురు ప్రపంచ నేతలు, ప్రముఖులు హాజరయ్యారు. దాదాపు 2 లక్షల మంది ప్రజలు పోప్‌కు తుది వీడ్కోలు పలికేందుకు తరలివచ్చారు. పోప్ ఫ్రాన్సిస్‌ను 'ప్రజల పోప్' గా కార్డినల్ గియోవన్నీ బటిస్టా రే అభివర్ణించారు. సామాన్యులతో సైతం మమేకమయ్యే అద్భుతమైన శైలి ఆయన సొంతమని కొనియాడారు. తన 12 ఏళ్ల పదవీ కాలంలో చర్చిలో సంస్కరణలకు, పేదల సేవకు పోప్ ఫ్రాన్సిస్ అధిక ప్రాధాన్యతనిచ్చారు. ఆయన కోరిక మేరకే అంత్యక్రియల కార్యక్రమాలను నిరాడంబరంగా నిర్వహించారు. వాటికన్ సంప్రదాయాలకు భిన్నంగా, రోమ్‌లోని సెయింట్ మేరీ మేజర్ బాసిలికాలో ఆయన భౌతికకాయాన్ని ఖననం చేయనున్నారు. భారత్ తరపున రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలోని ప్రతినిధి బృందం పోప్ ..మిగతా 2లో

కోర్టు మొట్టి కాయలతో...

# దారి కొచ్చిన ట్రంప్

యూఎస్ విద్యార్థులకు భారీ ఊరట

వీసా రద్దు నిర్ణయం వెనక్కి తీసుకున్న ప్రభుత్వం




వాషింగ్టన్ ఏప్రిల్ 26(నిఘా న్యూస్): ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి బహిష్కరణ ముప్పు ఎదుర్కొంటున్న వందల మంది విద్యార్థులకు భారీ ఉపశమనం లభించింది. వారి వీసాలు/ చట్ట బద్ధ హెూదాను రద్దు చేస్తూ ఇటీవల తీసుకున్న నిర్ణయంపై ట్రంప్ సర్కారు వెనక్కి తగ్గింది. ప్రధానంగా ఇటీవల కోర్టు ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టింది. నిర్ణయాన్ని రద్దు చేసింది దీంతో ట్రంప్ సర్కార్ ఆ విద్యార్థుల లీగల్ ..మిగతా 2లో

# ఇరాన్ పోర్టులో భారీ పేలుడు

నలుగురు మృతి, 516 మందికి గాయాలు



న్యూఢిల్లీ/ఇరాన్ ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): దక్షిణ ఇరాన్‌లోని ఓడ రేవులో భారీ భారీ పేలుడు సంభవించింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి 516 మంది గాయపడ్డారు. బందర్ అబ్బాస్ నగరానికి వెలుపల ఉన్న రాజై ఓడరేవులో ఈ పేలుడు శనివారం సంభవించింది. అయితే ఇప్పటివరకు నలుగురు మృతిచెందినట్లు ..మిగతా 2లో

యువతకు నైపుణ్య శిక్షణ..

# ఉద్యోగాల నియామకం



విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు అత్యధిక ప్రాధాన్యత

భారత్ సమ్మిట్ లో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం

తెలంగాణ ప్రగతిపై సమగ్ర నివేదన

రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్, పంటల బీమా అమలు

యువతకు నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు

మహిళా సాధికారతకు ప్రాధాన్యం, కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యం

తెలంగాణ ప్రగతిపై సీఎం రేవంత్ ప్రసంగం

2



2

కర్రిగుట్టల్లో ...

38 మంది మావోల

# ఎన్‌కౌంటర్

శాంతి చర్చలతో సమస్యల పరిష్కారం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మావోల లేఖ



2

శాంతి చర్చలకు...

# కేంద్రం ముందుకు రావాలి

నెల రోజులపాటు ప్రభుత్వం కాల్పుల విరమణ పాటించాలి

ప్రొ. హరగోపాల్ కీలక వ్యాఖ్యలు

# యువతకు నైపుణ్య శిక్షణ ఉద్యోగాల నియామకం

హైదరాబాద్ ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ప్రభుత్వ ప్రాధాన్యతలు, చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలపై కీలక ప్రసంగం చేశారు. తమ ప్రభుత్వానికి రైతులు, మహిళలు, యువత అత్యంత ముఖ్యమైన భాగస్వాములని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలన్నదే తమ లక్ష్యమని, 'తెలంగాణ రైజింగ్' పేరిట రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు.




### రైతులు, యువతకు అండగా

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయానికి పెద్దపీట వేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధరతో పాటు, వరి క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నామని, దీనివల్ల రైతులు లాభాలు ఆర్జిస్తున్నారని చెప్పారు. రైతు బీమాతో పాటు పంటల బీమా ద్వారా కూడా కర్షకులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. యువత విద్య, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించామని, నైపుణ్యాలు లేని యువత కోసం 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ప్రారంభించామని తెలిపారు. తాము బాధ్యతలు స్వీకరించిన తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు ఐదు లక్షల మంది యువతకు లబ్ధి చేకూరేలా 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రారంభించామని వివరించారు.

### మహిళా సాధికారతే లక్ష్యం

తెలంగాణ సంస్కృతిలో మహిళలకు సమానత్వం, గౌరవం ఇస్తామని సీఎం ఉద్ఘాటించారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో పురుషులతో సమానంగా మహిళలు పోరాడారని గుర్తుచేశారు. తమ ప్రభుత్వానికి మహిళలు అత్యంత ముఖ్యమని, రాష్ట్రంలో 67 లక్షల మంది సభ్యులతో మహిళా స్వయం సహాయక సంఘాలు బలంగా ఉన్నాయని తెలిపారు. కోటి మంది మహిళలను విజయవంతమైన వ్యాపారవేత్తలుగా, కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని వివరించారు. సౌర విద్యుత్ ప్లాంట్లు, ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకుల యాజమాన్యాన్ని మహిళలకు అప్పగించామని, ప్రీమియం రిటైల్ అవుట్‌లెట్లలో వారికి దుకాణాలు కేటాయించామని చెప్పారు. మహిళల సౌర విద్యుత్ కంపెనీల నుంచి వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు డిస్కంలు ఒప్పందాలు చేసుకున్నాయని, 600 బస్సుల నిర్వహణ బాధ్యత మహిళలకే ఇచ్చామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి ఏడాదిలోనే 4.50 లక్షల కుటుంబాలకు రూ.22,000 కోట్లు అందించామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కోసం 15 నెలల్లో రూ.5,000 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. గ్యాస్ సిలిండర్‌పై రూ.500 రాయితీ ఇస్తున్నామని కూడా తెలిపారు.

### విద్య, వైద్యం, మౌలిక వసతులపై దృష్టి

విద్య, వైద్యం తమ ప్రభుత్వ ప్రాధాన్యతలని సీఎం స్పష్టం చేశారు. రూ.10 లక్షల వరకు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరించే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తున్నామని, సీఎం సహాయ నిధి ద్వారా ఏడాదిలో రూ.1,000 కోట్లు ఆరోగ్య సంరక్షణకు అందించామని తెలిపారు. కాలుష్య కాసారంగా మారిన 55 కిలోమీటర్ల మూసీ నదికి పునరుజ్జీవం కల్పిస్తున్నామని, భవిష్యత్తులో ఇది నగరానికే ప్రధాన ఆకర్షణగా మారుతుందని, వేల ఉద్యోగాలు సృష్టిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చేందుకు రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ సహా అనేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపడుతున్నామని వివరించారు.

### సామాజిక న్యాయం, పారదర్శక పాలన

దాదాపు వందేళ్ల తర్వాత కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణ అని సీఎం గర్వంగా ప్రకటించారు. బీసీల సాధికారత తమ ప్రభుత్వ విధానమని, దళితుల చిరకాల డిమాండ్ అయిన ఎస్సీ కోటా వర్గీకరణను అమలు చేశామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో థర్డ్ జెండర్‌ను నియమించిన తొలి ప్రభుత్వం కూడా తమదేనని, వారిని ఇతర శాఖల్లోకి కూడా తీసుకుంటామని చెప్పారు. పారదర్శక పాలన కోసం ప్రతి వారం 'ప్రజావాణి' నిర్వహిస్తున్నామని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని, దావోస్, అమెరికా, జపాన్ వంటి దేశాల్లో పర్యటించి రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని, తద్వారా ప్రైవేట్ రంగంలో యువతకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతినిధులు తెలంగాణ అభివృద్ధి గాథను, తమ దార్శనికతను, విజయాలను ప్రపంచానికి తెలియజేయాలని, 'తెలంగాణ రైజింగ్'కు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.




## ఫామ్ హౌస్‌కే పరిమితమైన...
# బాహుబలి ప్రసంగంపై ఆసక్తి

మొదటి పేజీ తరువాయి...

ఆసక్తి నెలకొంది. పార్టీ అధినేత కెసిఆర్ గత కొంతకాలంగా ఫామ్‌హౌజ్‌కే పరిమతం అయ్యారు. ఈక్రమంలో ఆదివారం నాటి సభలో కెసిఆర్ ఏం సందేశం ఇస్తారన్నది ఆసక్తిగా ఆమరింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వరంగల్ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఓరుగల్లు వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులతో పాటు తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్యనేతలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అయితే, ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలు ఆవిష్కరించి కదలి రావాలని కేటీఆర్ సూచించారు. పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక సభ కావడంతో, సభకు హాజరయ్యే వారు గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి సభకు తరలి రావాలనే ఉత్సాహం ప్రజల్లో పెద్ద ఎత్తున కనిపిస్తుంది. వారందరినీ సమన్వయం చేసుకుని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు. పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు తరలి వచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలు కట్టుకుని ఉత్సాహంగా బయలు దేరాలని కేటీఆర్ సూచించారు. ఇక, ఎండల వల్ల ఇబ్బంది లేకుండా ప్రతి బస్సులో మంచి నీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు, భోజన వసతులకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. తెలంగాణ నలువైపుల నుంచి తరలి వచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే రూట్ మ్యాప్ పంపించాం. దానికి అనుగుణంగానే ఆయా రూట్లలో సభ స్థలికి చేరుకోవాలన్నారు. సభా ప్రాంగణానికి 30 కిలోమీటర్ల దూరం నుంచి రోడ్లపై ఎక్కడ వాహనాలు నిలపరాదు. నేరుగా సూచించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొని వాహనాలను నిలపాలి. అనేక ప్రాంతాల్లో పార్టీ వాలంటీర్లు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశర చేయడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. చారిత్రక సభలో కేసీఆర్ ప్రసంగంపై అన్ని వర్గాల్లో పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొంది. రాష్ట్ర రాజకీయాల్లో ఈ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని కేటీఆర్ స్పష్టం చేశారు.




## కోర్టు మొట్టి కాయలతో...
# దారి కొచ్చిన ట్రంప్


మొదటి పేజీ తరువాయి...

స్టేటస్‌ను పునరుద్ధరించింది. ఈమేరకు అమెరికా ప్రభుత్వానికి చెందిన ఓ న్యాయవాది తాజాగా వెల్లడిరచారు. వీసాలు రద్దయిన వారిలో కొంతమంది భారతీయ విద్యార్థులు కూడా ఉన్నట్లు సమాచారం. ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటి చాలా చిన్న కారణాలతోనే వారి చట్టబద్ధ హెూదాను తొలగించినట్లు అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ పేర్కొంది. అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, విదేశీ విద్యార్థులపైనా ఉక్కుపాదం మోపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే వివిధ కారణాలతో 187 కాలేజీలకు చెందిన 1200 మందికి పైగా విదేశీ విద్యార్థుల వీసా లేదా వారి చట్టబద్ధ హెూదాలను రద్దు చేసింది. దీంతో డిపోర్టేషన్, నిర్బంధం ముప్పు పొంచి ఉండటంతో ఆ విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. వీరిలో కొంతమంది ఇప్పటికే అమెరికాను వీడగా కొందరు రహస్య ప్రదేశాల్లో తల దాచుకున్నారు. ఇంకొందరు క్లాసులకు వెళ్లడం లేదు. తమ వీసాల రద్దుపై విద్యార్థులు న్యాయస్థానాలను ఆశ్రయించారు. కాలిఫోర్నియా, బోస్టన్ కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన ఆయా న్యాయస్థానాలు, విద్యార్థుల వీసా రద్దును ఆపాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఆయా విద్యార్థుల చట్టబద్ధ హెూదాను తాత్కాలికంగా పునరుద్ధరించింది. సాధారణంగా వీసా లేదా చట్టబద్ధ హెూదా రద్దయినప్పుడు.. విదేశీ విద్యార్థుల వివరాలను పొందుపర్చే స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ డేటాబేస్ నుంచి వారి వివరాలు తొలగిస్తారు. అయితే, ఈ రికార్డుల టెర్మినేషన్‌కు సంబంధించిన ట్రంప్ సర్కారు త్వరలోనే కొత్త పాలసీ తీసుకురానున్నట్లు తెలుస్తోంది. అప్పటివరకు తొలగించిన విద్యార్థుల రికార్డులన్నింటినీ తిరిగి యాక్టివేట్ చేస్తున్నట్లు ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. దీంతో ఆయా విద్యార్థులకు చట్టబద్ధ హెూదా లభిస్తుందన్నారు.

## వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్
# అంత్యక్రియలు

మొదటి పేజీ తరువాయి...

అంత్యక్రియలకు హాజరైంది. కేంద్ర సహాయ మంత్రి జార్జ్ కురియన్ మాట్లాడుతూ పోప్ ఫ్రాన్సిస్ అన్ని మతాలు, జాతులను గౌరవించిన గొప్ప మానవతావాది అని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా పోప్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ సమాజానికి ఆయన చేసిన సేవలను ప్రపంచం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ట్వీట్ చేశారు. గతంలో వలసలు, వాతావరణ మార్పులు వంటి అంశాలపై ట్రంప్ విధానాలతో పోప్ ఫ్రాన్సిస్ విభేదించినప్పటికీ, ఆయనపై గౌరవంతోనే అంత్యక్రియలకు హాజరైనట్లు ట్రంప్ విలేకరులకు తెలిపారు. కాగా, పోప్ అంత్యక్రియలకు ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ రోమ్‌లో సమావేశమయ్యారు. ఇరువురు నేతలు కొద్దిసేపు ప్రైవేట్‌గా భేటీ అయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో వైట్‌హౌస్‌లోని ఓవల్ కార్యాలయంలో జరిగిన సమావేశం తర్వాత వీరిద్దరూ ముఖాముఖిగా భేటీ కావడం ఇదే తొలిసారి.



## మత్స్యకారుల కోసం
# మరో పథకం

మొదటి పేజీ తరువాయి...

పనిచేసే స్వభావం ఉన్నవారికి అండగా నిలవడం ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్యమని స్పష్టం చేశారు. ఈ పథకం ప్రారంభం సందర్భంగా తాను శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గ పరిధిలోని బుడగట్లపాలెం గ్రామాన్ని సందర్శించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. అక్కడ మత్స్యకార సోదరులతో నేరుగా మాట్లాడి వారి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నానని వివరించారు. ప్రభుత్వ పరంగా వారికి అన్ని విధాలా మేలు చేసే కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ఆ కష్టజీవులతో గడిపిన సమయం, రాష్ట్ర ప్రజల కోసం మరింత కష్టపడి పనిచేయాలనే తన సంకల్పాన్ని మరింత దృఢపరిచిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## ఆధునిక మీడియాతో...
# మారిన రాజకీయం

మొదటి పేజీ తరువాయి...

తరం భాషను రాజకీయ నాయకులు అర్థం చేసుకోవాలని సూచించారు. కొత్త తరాన్ని ప్రోత్సహించాలి, యువ నేతలను తయారు చేయాలని రాహుల్ గాంధీ తెలిపారు. పాతతరం నాయకత్వం అంతరించి పోయింది. రాజకీయాల్లోకి కొత్త తరం రావాలి. కొత్త తరం భాషను రాజకీయ నాయకులు అర్థం చేసుకోవాలి. కొత్త తరాన్ని ప్రోత్సహించాలి, యువ నేతలను తయారు చేయాలి. గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు ఎంతో మారిపోయాయి. ఆధునిక, సామాజిక మాధ్యమాలతో అంతా మారి పోయిందన్న రాహుల్ గాంధీ.



# కర్రిగుట్టల్లో 38 మంది మావోల ఎన్‌కౌంటర్

### శాంతి చర్చలతో సమస్యల పరిష్కారం
### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మావోల లేఖ

హైదరాబాద్ ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో కర్రిగుట్టలే లక్ష్యంగా భద్రతా దళాలు చేపట్టిన 'ఆపరేషన్ కగార్' ముమ్మరంగా కొనసాగుతోంది. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లా ధర్మ తాళ్లగూడెం కర్రిగుట్టలు మావోయిస్ట్ మోస్ట్ వాంటెడ్ నేతలతో పాటు మావోయిస్టు సాయుధ విభాగమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీకి చెందిన వెయ్యి మందికిపైగా సభ్యులు సంచరిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం భద్రతా దళాలకు అందింది. దీంతో అలర్ట్ అయిన వారు గత వారం రోజులుగా కర్రిగుట్ట ను టార్గెట్‌గా చేసుకుని దాదాపు 5,500 మందితో డీఆర్‌జీ బస్తర్ ఫైటర్ కోబ్రా, సీఆర్‌పీఎఫ్, ఎస్టీఎఫ్ సైనికులు భారీ కూంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయి. ముఖ్యంగా హెలికాప్టర్లు, అత్యాధునిక టెక్నాలజీ కలిగిన డ్రోన్లతో అడవిలో అణువణువు గాలిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ జరగిన ఎదురుకాల్పుల్లో సుమారు 38 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయినట్లుగా ప్రాథమికంగా తెలుస్తోంది. మృతుల సంఖ్య కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. కానీ, మావోయిస్టుల మృతిపై ఇప్పటి వరకు అధికారులు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.


### మావోయిస్టుల కీలక లేఖ

కర్రిగుట్టల్లో కూంబింగ్ కొనసాగుతోన్న వేళ శుక్రవారం మధ్యాహ్నం బస్తర్ మావోయిస్టులు ఇంచార్జ్ పేరిట సంచలన లేఖ విడుదలైంది. ఆ లేఖలో 'ఆపరేషన్ కగార్'ను వెంటనే నిలిపివేసి శాంతి చర్చలకు కేంద్రంతో పాటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. శాంతి చర్చలతో సమస్య పరిష్కారం అవుతోందని తాము భావిస్తున్నామని అన్నారు. శాంతి చర్చల విషయంలో తమ పార్టీ కేంద్ర కమిటీ ఇప్పటికే లేఖలు విడుదల చేసిందని గుర్తు చేశారు. కానీ, కేంద్రం మావోయిస్టులపై యుద్ధం ప్రకటించి తుదముట్టించేందుకు పూనుకుందని ఆరోపించారు. ఛత్తీస్‌గఢ్ –తెలంగాణ సరిహద్దులో కూంబింగ్‌తో పాటు 'ఆపరేషన్ కగార్'ను నెల రోజుల పాటు వాయిదా వేయాలని ఆ లేఖలో ప్రస్తావించారు.

# ఇరాన్ పోర్టులో భారీ పేలుడు

మొదటి పేజీ తరువాయి...

ఇరాన్ మృతుల సంఖ్యపై అప్డేట్ ఇచ్చింది.



### కంటైనర్లలో పేలుడు

రాజై పోర్టులో ఉన్న అనేక కంటైనర్లలో పేలుడు సంభవించినట్లు అధికారులు తెలిపారు. గాయపడ్డవారిని వైద్యం కోసం తరలించినట్లు పేర్కొన్నారు. పోర్టులో పేలుడు సంభవించిన తర్వాత దట్టమైన నల్లటి పొగ కమ్ముకున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఈ పేలుడుకు గల కారణాలను అధికారులు వెల్లడించలేదు. ఈ ఘటనపై స్థానిక విపత్తు నిర్వహణ అధికారి మెహర్దాద్ హసన్జాదే స్పందించారు. ఈ ఘటన రాజై పోర్టులో నిల్వ ఉన్న కొన్ని కంటైనర్లు పేలడంతో ప్రమాదం జరిగిందని చెప్పారు. ప్రస్తుతం తాము గాయపడ్డవారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలిస్తున్నామని తెలిపారు.

### భయానకమైన పేలుడు

పేలుడు శబ్దానికి ఘటనాస్థలం నుంచి కొన్ని కి.మీ దూరంలో భవనాల అద్దాలు ధ్వంసమైనట్లు వీడియోలో కన్పిస్తోంది. పేలుడు ధాటికి ఓ భవనం కూలిపోయినట్లు ఇరాన్ మీడియా పేర్కొంది. అలాగే పోర్టు వద్ద ఉన్నవారి కేకలు వినిపిస్తున్నాయి. అధికారులు త్వరితగతిన సహాయక చర్యలను చేపడుతున్నారు.

### వీడియోలు వైరల్

రాజై పోర్టులో పేలుడు తీవ్రత భయానకంగా ఉంది. పేలుడు సంభవించిన వెంటనే మంటలు ఎగిసిపడ్డాయి. అగ్నికీలలు కంటైనర్ యార్డ్ మొత్తం వ్యాపించాయి. పేలుడు శబ్దం కొన్ని కిలోమీటర్ల దూరం పాటు వినిపించింది. దట్టమైన పొగ పోర్ట్ మొత్తం అలుముకుంది. పలు భవనాల కిటికీలు, పోర్ట్ కు దూరంగా పార్క్ చేసి ఉంచిన వాహనాల అద్దాలు కూడా పగిలి పోయాయి.

### ఏటా భారీ మొత్తంలో ఎగుమతులు, దిగుమతులు

ఇదిలా ఉండగా రాజై ఓడరేవులో ప్రధానంగా కంటెయినర్ల కార్యకలాపాలు జరుగుతుంటాయి. ఏటా 80 మిలియన్ టన్నుల (72.5 మిలియన్ మెట్రిక్ టన్నులు) సరకు ఎగుమతి, దిగుమతి అవుతుంది. స్థానికంగా చమురు ట్యాంకులు, పెట్రో కెమికల్ సౌకర్యాలు ఉన్నాయి.

### రాజధానికి వెయ్యి కి.మీ దూరంలో పోర్ట్

రాజై ఓడరేవు ఇరాన్ రాజధాని టెహ్రాన్ కు ఆగ్నేయంగా 1,050 కిలోమీటర్లు (652 మైళ్ళు) దూరంలో ఉంది. దీని ద్వారా మొత్తం 20శాతం చమురు వ్యాపారం జరుగుతుంది. ఒమన్ లో ఇరాన్ తో అణ్వాయుధ అంశంపై అమెరికా చర్చలు చేపడుతున్న నేపథ్యంలో ఈ పేలుడు జరగడం గమనార్హం. కాగా, ఇటీవల కాలంలో ఇరాన్ లో పారిశ్రామిక ప్రాంతాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ ఆంక్షల ఎదుర్కొంటున్న చమురు ఎగుమతి చేసే పోర్టుల్లో పోర్టుల్లో ప్రమాదాలు ఎక్కువైపోయాయి.




## మే ఐదున రూ.5413 కోట్లతో
# రోడ్డు ప్రాజెక్టులు ప్రారంభం

### తెలంగాణలో పలు ప్రాజెక్ట్‌లకు
### కేంద్ర మంత్రి గడ్కరీ శంకుస్థాపన
### వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ తెలంగాణలో పర్యటించనున్నారు. మే 5న కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి.కిషన్ రెడ్డితో కలిసి రాష్ట్రంలో పలు బహుళ అభివృద్ధి ప్రాజెక్టలకు శంకుస్థాపన చేయనున్నారు. ఆదిలాబాద్, హైదరాబాద్‌లో ఆయన పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా రూ.5,413 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. ఆదిలాబాద్‌లో రూ.3,694 కోట్ల విలువైన 123 కి.మీ రహదారి ప్రారంభించనున్నారు. అలాగే రూ.168.47 కోట్ల విలువైన 8.1 కి.మీ. రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారు. హైదరాబాద్‌లో రూ.895.64 కోట్ల విలువైన 22.57 కి.మీ రహదారి ప్రారంభించనున్నారు. రూ.657.27 కోట్ల విలువైన 20.87 కి.మీ రహదారికి శంకుస్థాపన చేయనున్నారు. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సూత్రప్రాయంగా హైదరాబాద్ ప్రాంతీయ రింగ్ రోడ్డు (దక్షిణ భాగం)ను జాతీయ రహదారిగా ప్రకటించడానికి అంగీకరించింది. రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం భూమిని కలిగి ఉంటుంది. సముపార్జన ఖర్చు, నిర్మాణ వ్యయం దాదాపు రూ.13 వేల కోట్లుగా అంచనా వేశారు. భూసేకరణ ఖర్చులో 50 శాతం దాదాపు రూ.2,230 కోట్లుగా అంచనా వేశారు. కిషన్ రెడ్డి ఈ ప్రాజెక్టుకు ముందస్తు ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్య అంచనా కమిటీ (పిపిపిఎసి), క్యాబినెట్ ఆమోదం హైదరాబాద్ ఉత్తర వైపున ఉన్న గ్రీన్‌ఫీల్డ్ ప్రాంతీయ ఎక్స్‌ప్రెస్ హైవే కోసం ఆర్థిక త్రైపాక్షిక ఒప్పందంపై సంతకం చేయాలని అభ్యర్థించారు. 50 శాతం ఖర్చుతో సహా ప్రాజెక్ట్ మొత్తం నిర్మాణ వ్యయం దాదాపు రూ.18,772 కోట్లు అంచనా వేశారు. అదనంగా, ఐకానిక్ కేబుల్ బ్రిడ్జితో సహా రూ.4,891 కోట్ల విలువైన రాబోయే హైవే ప్రాజెక్టులను రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఆమోదించింది.



## శాంతి చర్చలకు...
# కేంద్రం ముందుకు రావాలి

### నెల రోజులపాటు ప్రభుత్వం కాల్పుల విరమణ పాటించాలి
### ప్రొ. హరగోపాల్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): మావోయిస్టులతో ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని, దీనిపై కేంద్రం వెంటనే స్పందించాలని పౌర హక్కుల నేత ప్రొ. హరగోపాల్ అన్నారు. దేశంలోని మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ నిర్వహిస్తోంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా మావోయిస్టు ప్రాంతాల్లో కూంబింగ్ నిర్వహించి ఇప్పటికే పెద్ద సంఖ్యలో మావోయిస్టులను మట్టుబెట్టింది. ఈ నేపథ్యంలోనే చత్తీస్ గఢ్ సరిహద్దులలోని కర్రిగుట్టలో భారీ ఎన్‌కౌంటర్ జరిగినట్లు తెలుస్తోంది. ఇందులో దాదాపు 38 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వరుస ఎన్‌కౌంటర్లపై ప్రొ.హరగోపాల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు సిద్ధమని మావోయిస్టు పార్టీ నేతలు ప్రకటించారని, శాంతి చర్చలు జరిపేందుకు ప్రభుత్వం ఎందుకు ఆలోచిస్తుందని అన్నారు. పాలన రాజ్యాంగబద్ధంగా జరగాలి అంటే ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని సూచించారు. దీని కోసం నెలరోజుల పాటు కాల్పుల విరమణకు మావోయిస్టు పార్టీ సిద్ధంగా ఉందని, ఈ నెల రోజుల పాటు పార్టీ నేతలతో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అనంతం శాంతి చర్చలు జరిపేందుకు సిద్ధం అవుతామని తెలిపారు. విప్లవ పార్టీ శాంతి చర్చలకు సిద్ధమే అన్నప్పుడు కేంద్రం స్పందించాలని హరగోపాల్ అన్నారు.

## బీఆర్ఎస్ రంగు కుర్తాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మౌలాలి, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలలో భాగంగా హెచ్ బీ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రౌండ్ లో డివిజన్ మాజీ అధ్యక్షులు కరిపే ప్రవీణ్ ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ రంగు కుర్తాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 100 మంది కార్యకర్తలకు కుర్తాల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ రంగు కుర్తాలు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అంటూ ప్రవీణ్ ని అభినందిస్తూ, రేపటి చలో వరంగల్ బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, గంధం నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మంఖాల్ లో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ



**మహేశ్వరం, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** 27న వరంగల్ లో తలపెట్టిన బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని తుక్కుగూడ మున్సిపాలిటీ యూత్ ప్రెసిడెంట్ సామ్యూల్ రాజ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా రెడ్డి ఆదేశానుసారం తుక్కుగూడ మున్సిపాలిటీ మంఖాల్ 8 వార్డులో యూత్ ప్రెసిడెంట్ సామ్యూల్ రాజ్ ఆధ్వర్యంలో జెండా ఎగర వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రవి నాయక్, 8వ వార్డు ప్రెసిడెంట్ ప్రవీణ్, లావణ్య రెడ్డి, సుధాకర్, శ్రీధర్, మహేష్, భరత్, జయరాజ్, రాజు, అనిల్, రాహుల్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని నిరసిస్తూ సిఐటియు నిరసన



**ఉప్పల్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** జమ్మూ కాశ్మీర్ తీవ్రవాద దాడులకు వ్యతిరేకంగా ఉప్పల్ చౌరస్తా లో ఉప్పల్ సర్కిల్ సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ తీవ్రవాదం నశించాలి కాశ్మీర్ లో శాంతిని నెలకొల్పాలని 28 మంది పర్యాటకులను కాల్చివేయడం తీవ్రవాదాన్ని ఖండించారు. వెంటనే దోషులను కఠినంగా కేంద్ర ప్రభుత్వం శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జె. వెంకన్న, నాగరాజు, గౌస్, వై.వెంకటేశ్వర్లు, ఉపేందర్, ఊర్మిళ, వెంకటేష్, పట్టాభి రామయ్య, రవి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాపురం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు

### పాకాల సీఐ సుదర్శన్ ప్రసాద్



**చంద్రగిరి, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో డీఎస్పీ ప్రసాద్ సూచనల మేర పలుచోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు పాకాల సి.ఐ సుదర్శన్ ప్రసాద్ పేర్కొన్నారు. భద్రత దృష్ట్యా గ్యాస్ గోడౌన్,పాకాల చిత్తూర్ రోడ్డు కూడలి,మొగరాల, కృష్ణాపురం, దామలచెరువు,మ్యాంగో నగర్ ప్రాంతాలలో ఏర్పాటు చేసినట్లు పాకాల సిఐ సుదర్శన్ ప్రసాద్ తెలియజేశారు. ముఖ్యమైన ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.

## చిలుకా నగర్ లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**చిలుకానగర్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్లో సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీతతో కలిసి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీత మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లోని సాయిరాం నగర్ కాలనీలో నూతన సీసీ రోడ్డుకు శంకుస్థాపన, కుమ్మరి గ్రేవియార్డు ప్రారంభోత్సవం చేసినట్లు తెలిపారు. డివిజన్లో ఇప్పటివరకు సుమారు 90 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ప్రణాళిక బద్ధంగా ఎలక్షన్ లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డి.ఈ.వెన్నెల గౌడ్, ఏ.ఈ.రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, సాయిరాం నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కుమ్మరి సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిజెఎసి రాష్ట్ర కన్వీనర్ గా నర్సయ్య గౌడ్



**హైదరాబాద్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** తెలంగాణ ఉద్యమ కారుల టిజెఎసి రాష్ట్ర కన్వీనర్ గా తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మేకపోతుల నర్సయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాంనగర్ లో శనివారం జరిగిన అడహాక్ కమిటీ సభ్యుల సమావేశంలో సభ్యులు నర్సయ్య గౌడ్ ను ఎన్నుకున్నారు. కో కన్వీనర్ లు గా జి.రూబీ స్టీవెన్ సన్, జి.వీరారెడ్డి కోఆర్డినేటర్ లు గా బండి రమేష్, తెలంగాణ వెంకన్న, ఉప్పు సుధాకర్, బొల్లం శ్రీనివాస్, టి.రవీందర్ నియమితులయ్యారు. పూర్తి స్థాయి కమిటీని త్వరలో ప్రకటిస్తామని కో కన్వీనర్ జి.రూబీ స్టీవెన్ సన్ తెలిపారు. తెలంగాణ ఉద్యమ కారుల టిజెఎసికి మద్దతుగా తొలి మలి దశ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొల్లపల్లి నాగరాజు, రైల్వే జెఎసి నుంచి ముత్తయ్య యాదవ్, సత్యనారాయణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కన్వీనర్ గా మేకపోతుల నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులు, 250 గజాల ఇంటి స్థలం, ఫించన్, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఆయన కోరారు. అదే విధంగా వరంగల్ బిఆర్ ఎస్ రజత్సవ బహిరంగ సభలో ఉద్యమ కారులకు మద్దతుగా తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం వరకు దశలవారీగా ఉద్యమ కార్యాచరణ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన వివరించారు. ఆఖరికి ఉద్యమ కారుల సంక్షేమం లక్ష్యంగా జూన్ ఒకటిన అమరవీరుల స్థూపం వద్ద ఉద్యమ కారులు ఆమరణ నిరాహారదీక్షలు చేపడతారని నర్సయ్య గౌడ్ వివరించారు.

## మత ఉగ్రవాదం నశించాలి

### ఉగ్ర దాడిని నిరసిస్తూ క్రైస్తవ సంఘాల నిరసన

### మోకాళ్ళ ప్రార్థన చేసిన క్రైస్తవులు




**ఉప్పల్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** మత ఉగ్రవాదం నశించాలి" కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాద మారణకాండను ఖండిస్తూ, ప్రపంచ శాంతి కోసం క్రైస్తవ సంఘాలు మోకాళ్ళ ప్రార్థన చేశారు. దుశ్చర్యను తీవ్రంగా ఖండించాయి. ఉప్పల్ రింగ్ రోడ్ లో శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో మృతులకు నివాళి అర్పించారు. "ఉగ్రవాదం నశించాలి. మానవత్వం వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ, ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం తీవ్రవాదులతో క్రైస్తవులకు, భారతదేశంలో హిందువులకు ప్రమాదం ఉంది. మత ఆధారాలను గుర్తించి కాల్పులకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఉగ్రవాద సంస్థలను వారికి సహకరిస్తున్న వ్యక్తులను కఠినంగా వ్యవహరించాలని, దేశ వ్యాప్తంగా సాధారణ పౌరులకు భద్రతకు మరింతగా పెంచి తీవ్రవాదాన్ని అరికట్టేందుకు కృషి చేయాలని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్, ఉప్పల్ ప్రాంతాలకు చెందిన పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్ సత్యం, రెవ ప్రకాష్, మనోజ్, గోన ఫిలిప్, అగ్రిప్ప రాజు, తేజోమయ, దేవదాసు, రెవ జీ.కే.బాబు, దేవదానం, జెరుషలేము మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

- బిఆర్ఎస్ నాయకులు కాటపల్లి రాంచంద్రారెడ్డి
- లక్ష్మీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ




**బోడుప్పల్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** పహల్గాంలో యాత్రికులపై మూకుమ్మడిగా ఉగ్రవాదులు దాడి చేసి అమానీయంగా ప్రజలను చంపడం హేయమైన చర్య అని, ప్రత్యేకంగా హిందువులను లక్ష్యంగా పెట్టుకొని దాడి చేసి చంపడం దారుణమైన విషయమని బీఆర్ఎస్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు కాటపల్లి రాంచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీ (హుడా) వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 7వ డివిజన్ వాసులు ఎన్టీఆర్ విగ్రహం నుంచి లక్ష్మీ నగర్ కాలనీ వరకు ఉగ్రదాడులను ఖండిస్తూ కొవ్వొత్తులతో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రదాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి శ్రద్ధాంజలి ఘటిస్తు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జయరాములు,కాటపల్లి సత్యంరెడ్డి, అమర లింగారెడ్డి, లక్ష్మీనారాయణ, రవీందర్ రెడ్డి,రాజాగౌడ్,నవీన్ రెడ్డి, రామకృష్ణ, ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, సుందర్, రాంరెడ్డి, కిరణ్ కుమార్, బ్రహ్మారెడ్డి, రజిత, లక్ష్మి నగర్ కాలనీ, గాయత్రి నగర్ వెంకటేశ్వర కాలనీ,గాయత్రి నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## జాబు కార్డ్ కలిగిన వారికి వంద రోజుల పని కల్పించాలి




### వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**మొవ్వ, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికులకు ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పించాలని, పంట బోదుల తో పాటు ఇతర పనులు గుర్తించాలని, ప్రతి గ్రామంలో ప్రతి సంవత్సరం చెరువు పనులు కూడా ఉపాధి కార్మికుల తోనే చేయించాలని, ఉపాధి పనుల్లో యంత్రాలు వినియోగించరాదని, ఏ పీ వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు డిమాండ్ చేసినారు. శనివారం మొవ్వ మండలంలో భట్ల పెనుమర్రు, బార్లపూడి గ్రామాలలో పర్యటించి ఉపాధి హామీ కార్మికులను కలుసుకొని వారి సమస్యలను తెలుసుకోవడం జరిగినది. పని ప్రదేశాల్లో మంచినీరు, టెంటు, మెడికల్ కిట్టు ఇంతవరకు ఎవరికీ ఇవ్వలేదని, పనులు చాలా తక్కువ రోజులే చూపిస్తున్నారని, వంద రోజుల పని పథకం అని చెప్పిన జాబ్ కార్డ్ కలిగిన వారికి గత సంవత్సరం 18 రోజులు మించి పనులు చూపలేదని, పలుగు లు ఇవ్వటం లేదని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించటం లేదని, పంట బోదులు పనులు తప్ప మిగతా పనులు గుర్తించి చేయించడం లేదని, ఇతర పనులు గుర్తించి పనులు కల్పించాలని కార్మికులు కోరారు. సమ్మర్ అలవెన్స్ ఇవ్వటం లేదని, 240 రూపాయలు మించి వేతనం రావటం లేదని, చేసిన పనులకు పే స్లిప్ లు ఇవ్వటం లేదని, కార్మికులు తెలియజేశారు. అదనపు పనులు గుర్తించాలని, ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని, కార్మికులకు పలుగు ఇతర పనిముట్లు అంద చేయాలని, మెట్ కు టేపు, సైకిల్, ఇతర పారి తోషకాలు అందజేయాలని, ప్రతి గ్రామంలో ప్రతి సంవత్సరం చెరువు పనులు కూడా గుర్తించి పని కల్పించాలని, కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, ఉపాధి పని దినాలు 200 రోజులకు పెంచాలని తదితర ఉపాధి హామీ కార్మికుల సమస్యలపై మే 5వ తేదీన జిల్లాలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని ఈ సందర్భంగా నారాయణరావు కార్మికులకు తెలియజేసినారు. మే 5 న జరిగే ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**ఉప్పల్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్ లో జరిగిన సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు రూపొందించిన చలో వరంగల్ పోస్టర్ ను ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అరటికాయల భాస్కర్ ముదిరాజ్,అన్య బాలకృష్ణ, వేముల సంతోష్ రెడ్డి, కృష్ణ గౌడ్, పంగ మహేంద్ర రెడ్డి, నిరంజన్ చారి, రంగ భాస్కర్ గౌడ్, కడిగే శేఖర్, చిలుకూరు శ్రీకాంత్, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పేదలకు ఆపన్నహస్తం సీఎం రిలీఫ్ ఫండ్: కెఎల్ఆర్



**మహేశ్వరం, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పారదర్శకంగా సీఎం రిలీఫ్ ఫండ్స్ అందిస్తున్నామని మహేశ్వరం నియోజకవర్గం, సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలు కారణాలతో అనారోగ్యం పాలైన బాధితులకు నేరుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కేఎల్ఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్స్ కు నిధులు కొరత లేకుండా ఎప్పటికప్పుడు చెక్కులు అందిస్తున్నామని కేఎల్ఆర్ తెలిపారు. పేదలకు ఆపన్నహస్తంగా సీఎంఆర్ఎఫ్ నిలుస్తుందని లక్ష్మారెడ్డి కొనియాడారు. పేదలకు కొండంత అండగా భరోసా నిస్తుందన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు అర్హులను మాత్రమే ఎంపిక చేయాలి



**మద్దూర్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులను మాత్రమే ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లాలోని కొత్తపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. గ్రామానికి చెందిన కొండన్న అనే దరఖాస్తుదారుని ఇంటికి వెళ్లి ఇంటి పరిస్థితిని చూశారు. ఇంటి పై కప్పు బండ రాళ్ళతో ఉందని హౌసింగ్ శాఖ ఏఈ నిర్ధారించగా, మిగతా వివరాలను పూర్తిగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అయితే ఇండ్ల పథకానికి మహిళా పేరుతోనే దరఖాస్తు చేయాల్సి ఉండేదని హౌసింగ్ అధికారి తెలిపారు. కొండన్న కు బదులుగా ఆయన భార్య పేరిట ఇల్లు వచ్చేలా చూడాలని గ్రామ మాజీ ప్రజా ప్రతినిధి ఒకరు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్, తహసిల్దార్ జయ రాములు, రెవెన్యూ అధికారులు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

### చిట్వేలు మండల విద్యాశాఖ అధికారి కోదండ నాయుడు



**రైల్వే కోడూరు, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** చిట్వేలు మండలంలో ప్రైవేటు విద్యాసంస్థలు వేసవి సెలవులలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా తరగతులు నిర్వహిస్తే పాఠశాల యాజమాన్యంపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని చిట్వేలు మండల విద్యాశాఖ అధికారి కోదండ నాయుడు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జూన్ నెల 12వ తేదీ వరకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించిందని అన్నారు. ముందస్తు అడ్మిషన్లు చేపట్టినా, అధిక ఫీజులు వసూలు చేసినా చర్యలు తప్పవు అన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి



**అనంతగిరి, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామానికి చెందిన దేవులపల్లి రామ్మూర్తి (45) అను అతను గేదెలను వెతుక్కుంటూ వెళ్ళగా ప్రమాదవశాత్తు కాలు జారి వాయిల సింగారం గ్రామ ఊర చెరువులో పడిపోగా ఈత రానందున నీట మునిగి మృతి చెందారు. మృతుని భార్య దేవులపల్లి జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ నవీన్ కుమార్ తెలిపారు.



శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం నిత్యం నిర్వహించే అన్నప్రసాద వితరణ పథకానికి శనివారం నాడు శ్రీ డి.కిరణ్ కుమార్ హైదరాబాద్ వాస్తవ్యులు లక్ష రూపాయల విరాళాన్ని విరాళ పరిరక్షకులు జి.రవికి అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు తగు రశీదుని శ్రీ స్వామి అమ్మవార్ల లడ్డు ప్రసాదాలను,శేషవస్త్రాలను దేవస్థానం వారు అందించడం జరిగింది.

-శ్రీశైలం, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):

## ఉగ్ర దాడిని నిరసిస్తూ న్యూ హేమానగర్ కాలనీలో నిరసన



**బోడుప్పల్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** న్యూ హేమానగర్ కాలనీ కమ్యూనిటీ భవన్ నుండి పహల్గమ్ ఉగ్రవాదుల దాడికి నిరసనగా కాలనీ మహిళలు సభ్యులు, స్కూల్ పిల్లలు మాజి కార్పోరేటర్ బొమ్మక సుగుణ బాలయ్య సమక్షంలో చిలుకా నగర్ పోచమ్మ గుడి ముందు పాకిస్థాన్ దిష్టిబొమ్మ తగలబెట్టి నిరసన ప్రదర్శన నిర్వహించారు. అమరుల కుటుంబాలకు కాలనీ ప్రసిడెంట్ కట్కం రాజేష్, సెక్రటరీ సుధాకర రెడ్డి, అడ్వజర్ చంద్రమౌళి,కన్వీనర్ డాక్టర్ రాజు,మల్లేష్. రవియాదవ్. మాక్డోల్ కాలనీ అధ్యక్ష ప్రసాద్ రెడ్డి. సెక్రటరీ మల్లేష్,యాదిరెడ్డి, లక్ష్మారెడ్డి, రవి, భగత్, రేవతి, రమాదేవి, రాణి తదితరులు పాల్గొని పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జై కిసాన్ జై భారత్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జమ్ము కాశ్మీర్లో అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను అతికిరాతకంగా భారత ప్రభుత్వం శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఉగ్రదాడికి నిరసనగా సిపిఐ కొవ్వొత్తుల ర్యాలీ




**పీర్జాదిగూడ, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉప్పల్ బస్ డిపో ఎదురుగా పహల్గాంలో ఉగ్రవాదులు మారణకాండనకు నిరసనగా మేడిపల్లి మండల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రచ్చ కిషన్, జె.లక్ష్మి మాట్లాడుతూ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, మతం పేరిట మారణ హోమం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలన్నారు. అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, వారి ఆత్మలకు శాంతి కలగాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరారు. ఉగ్రవాదం పిరికిపంద చర్యని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ సభ్యులు కే.ప్రమీల, సిహెచ్.మాధవి, బాపరాజు, భూతం అయిలయ్య, కనకయ్య, కొమరయ్య, ఇస్తారీ, మహేశ్వరి, బొందయ్య, జి.నాగరాజు, నర్సమ్మ, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో కొట్టుకు పోయిన పంట

### ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల విజ్ఞప్తి



**తూప్రాన్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** శనివారం రాత్రి గాలి దుమారం ఉరుములు మెరుపులతో కురిసిన ఆకాల వర్షానికి తూప్రాన్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో రైతులు ఆరబెట్టిన వడ్లు వరద తాకిడికి కొట్టుకొని పోవడం జరిగింది. ముఖ్యంగా మండలంలోని ఇస్లాంపూర్ పరిధిలోని రామప్ప గుడి బండ పైన చాలామంది రైతులు తాము పండించిన వడ్లను ఆరబెట్టుకుని ఐకెపి సెంటర్లకు తరలించే పనిలో ఉండగా శనివారం సాయంత్రం భారీ వర్షం కురియడంతో వడ్లు ఆరబెట్టిన కల్లాలు వర్షం తాకిడికి పూర్తిగా కొట్టుకొని పోవడం జరిగింది. అది చూసినా రైతులు లబోదిబోమని బాదుకుంటూ ఎంత ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయిందని అప్పులు చేసి పంట పండించి చేతికి వచ్చిన తరుణంలో పంట కొట్టుకుపోవడంతో బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్త పరిచారు. ప్రభుత్వం మమ్మల్ని తక్షణమే ఆదుకోవాలని ఇస్లాంపూర్ గ్రామ రైతులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# భూ భారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మద్దూర్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** జిల్లాలోని ప్రతీ రైతు భూ భారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని, అప్పుడే భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. భూ భారతి ద్వారా రైతులకు వారి భూములపై అన్ని రకాల హక్కులు కల్పించబడతాయని ఆమె చెప్పారు. భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా శనివారం జిల్లాలోని కొత్తపల్లి,గుండుమాల్ మండల కేంద్రాలలో రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దుచేసి జనవరిలో రూపొందించగా, ఈ నెల 14 న సీఎం రేవంత్ రెడ్డి చట్టాన్ని అమలులోకి తెచ్చారని, కేవలం మూడు నెలల లోపే రూల్స్ ను కూడా తీసుకువచ్చారని ఆమె తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో కొత్త చట్టం పై రైతులకు అవగాహన కల్పించేందుకు గత పది రోజులుగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో సదస్సులను ఏర్పాటు చేసి కొత్త చట్టం గురించి రైతులకు వివరించడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన అన్ని భూ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, వారికి భూధార్ కార్డును ఇవ్వడం జరుగుతుందన్నారు. ధరణిలో అధికారులకు అధికారాలను తొలగించడం వల్ల భూ సమస్యల పరిష్కారం నిమిత్తం రైతులు, సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, భూ భారతిలో అలాంటి అవసరం లేదని తెలిపారు. కింది స్థాయి అధికారుల వద్ద పొరపాట్లు జరిగితే లేదా పని కాకపోయినా పై స్థాయి అధికారులు న్యాయం చేసే అవకాశం కొత్త చట్టం లో ఉందన్నారు. ధరణిలో లేని అనేక వెసులుబాట్లు భూ భారతి చట్టంలో ఉన్నాయన్నారు. చట్టంలో మోకపై ఉన్న రైతులకు హక్కు ఉండాలన్నదే భూ భారతి చట్టం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఆయా సదస్సులలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, కొత్తపల్లి, గుండుమల్ తహసిల్దారులు జయరాములు, భాస్కర స్వామి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఏవో రేష్మా రెడ్డి, రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణను వ్యతిరేకిస్తూ.. ఏప్రిల్ 30న మధిరలో బహిరంగ సభ

### హాజరు కానున్న భట్టి, పొంగులేటి, కూనంనేని, కేటీఆర్,పువ్వాడ




**మధిర, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** వక్ఫ్‌సవరణ చట్టానికి వ్యతిరేకంగా తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 30న మధిర వ్యవసాయ మార్కెట్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ముస్లిం కేంద్ర కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్, ఉపాధ్యక్షులు జానాబ్ షేక్ హుస్సేన్ సాహెబ్,ప్రధాన కార్యదర్శి జానాబ్ షేక్ మొహమ్మద్ గౌసుద్దీన్ తెలిపారు. శనివారం మధిర షాదీ ఖానాలో విలేకరల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ముస్లింలకు రాంజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాసే కుట్రలకు కేంద్రం పాల్పడుతోందన్నారు. అందులో భాగంగానే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తెరపైకి తెచ్చి ముస్లిం కుటుంబాలను ఆందోళనకు గురి చేస్తోందని విమర్శించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు దేశ లౌకిక, ప్రజాస్వామిక వ్యవస్థకు పెను ప్రమాదమని, రాజ్యాంగ పరిరక్షణకు,లౌకిక వాదాన్ని కాపాడేందుకు దేశ ప్రజలు ఐక్యంగా పోరాడాలన్నారు. ఏప్రిల్ 30న మధిర వ్యవసాయ మార్కెట్లో జరిగే ఈద్ మీలాప్ వక్ఫ్ పరిరక్షణ ఐక్య బహిరంగ సభకు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్, డాక్టర్.రామ్ పునియాని తదితరులు హాజరవుతున్నారని ముస్లింలు ఈ బహిరంగ సభను విజయవంతం చేసేటందుకు భారీగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘం మండల అధ్యక్షులు షేక్ గాలిబ్,జనరల్ సెక్రెటరీ సైదులు,కోశాధికారి షేక్ జాకీర్ హుస్సేన్, సభ్యులు హైదర్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి: సీఐటీయు



**వలిగొండ, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో ప్రపంచ కార్మిక దినోత్సవం, కార్మికుల పండుగ మే ఒకటవ తేదీ మే డే ను ఘనంగా జరుపుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం వలిగొండ వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో సిఐటియు వలిగొండ మండల జనరల్ బాడీ సమావేశం కొండ నరసింహ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన పాండు మాట్లాడుతూ కార్మికులు కర్షకులు రోజుకు 12 గంటల పని విధానం వద్దని తన ప్రాణాలు బలి ఇచ్చి ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకున్న రోజు మే డే రోజు అని అన్నారు. అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని వక్రీకరిస్తూ కార్మికుల చేత మెట్టి చేయిస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్ట సవరణలు తీసుకువచ్చి సంఘం పెట్టుకునే హక్కు లేకుండా, కార్మికులకు పనికి తగ్గ వేతనం అడిగే దానికి వీలు లేకుండా నాలుగు లేబర్ కోడ్ తీసుకువచ్చి కార్మికుల గొంతు నొక్కి పడుతున్నాయని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న పని గంటల విధానాన్ని రద్దు చేయడం ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల ను రద్దు చేసేంత వరకు కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ఉత్సవాలను గ్రామ గ్రామాన పట్టణ కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిర్వహించాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి రాధారపు మల్లేశం హమాలీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జన్ని జంగయ్య, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి ఎల్లమయ్య, మండల కార్యదర్శి రాములు వ్యవసాయం మార్కెట్ హమాలి కార్మిక సంఘం నాయకులు నరసింహా, వల్లయ్య, సిఐటియు మండల నాయకులు రాములు, సత్తయ్య, అంజయ్య, జనార్ధన్, మల్లేశం, వెంకటేశం, ఎల్లయ్య, వీరస్వామి, రాములు, రేణుక, కృష్ణవేణి, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోనాయిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మేడ్చల్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండల పరిధిలోని డబిల్ పూర్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో కోనాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నరసింహులు యాదవ్, అగ్రికల్చర్ ఎక్స్ క్యూటివ్ ఆఫీసర్ సుమిత,డబిల్ పూర్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ సద్ధి సురేష్ రెడ్డి కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ నర్సింహులు యాదవ్ మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించి,మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డబిల్ పూర్ కో ఆపరేటివ్ సొసైటీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్,డబిల్ పూర్ కో ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్లు మధు సూదన్, మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రేగు రాజు కురుమ,దుర్గం శివ శంకర్ ముదిరాజ్,తుంకి భిక్షపతి మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడె మహేష్ కురుమ,మేడ్చల్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బట్టు మధు, బ్రహ్మ రెడ్డి, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ గౌడ్,జార్జ్,సల్ల వెంకటేష్ యాదవ్,సుదర్శన్ రెడ్డి, నరేందర్ సింగ్,దాగ్గిల శంకర్,దేవేందర్ రెడ్డి,డబిల్ పూర్ కో ఆపరేటివ్ సొసైటీ అధికారులు,వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు,మహిళా సంఘాలు,స్థానిక ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో కాంగ్రెస్ నిరసన ర్యాలీ



**మల్లాపూర్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** ఇటీవల జరిగిన కాశ్మీర్ పహల్గం ఉగ్రవాదులు దాడిలో తూటాలకు బలి అయిన టూరిస్టులకు న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ ఉగ్రవాదులను బహిరంగ ఉరిశిక్ష వేయాలని మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ నుంచి కోవొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కారిక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లాపూర్ కో ఆర్డినేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు,బొంగోని ఉమేష్, పీజీ. సుదర్శన్, దంతురి రాజు, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్, ఎస్.వి.కిట్టు ముజీబ్, శ్రీనివాస్, జోష్, మహిళా నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్సీ ఎస్టీ, బిసి నాయకులు, భారత దేశ అభిమానులు, దేశ భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అమాయకులైన పర్యాటకులను బలిగున్న ఉగ్రవాదులకు కఠినమైన శిక్ష విధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాకిస్తాన్ పై భారత్ కఠిన వైఖరి అవలంబించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉద్యమకారుల భవిష్యత్తును మరచిన కేసీఆర్

### రజతోత్సవ సభలో నైనా తగు నిర్ణయం తీసుకోవాలి



**అంబర్ పేట, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** వరంగల్ లో ఆదివారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సందర్భంగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల భవిష్యత్తుపై తగు నిర్ణయం తీసుకుని న్యాయం చేయాలని అంబర్ పేట నియోజకవర్గం టిఆర్ఎస్ సీనియర్ నేత ఉద్యమకారుడు కారంగుల లింగారావు విజ్ఞప్తి చేశారు. శనివారం అంబర్ పేట ప్రేమ్ నగర్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా తాను పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేస్తున్నానని తెలిపారు. తనతోపాటు చాలామంది ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు. ఉద్యమంలో తమపై కేసులు నమోదయాయని, అరెస్టు అయ్యామని లింగారావు గుర్తు చేశారు. అయితే ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న తమకు పార్టీ పదవుల్లో, నామినేటెడ్ పదవుల్లో తీరని అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం చాలామంది ఉద్యమకారులు పేదరికంలో మగ్గుతున్నారని, ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభలో ఉద్యమకారుల భవిష్యత్తుపై పార్టీ అధినేత కేసిఆర్ తగు నిర్ణయం తీసుకుని న్యాయం చేయాలని లింగారావు విజ్ఞప్తి చేశారు. పార్టీ పదవుల్లో నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించే దిశగా పార్టీ అధినేత సభాముఖంగా ఉద్యమకారులకు భరోసా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బాలాజీ హిల్స్ లో నూతన ఫీడర్ ప్రారంభం



**చిలుకానగర్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** చిల్కానగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని బోడుప్పల్ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ సూర్య హిల్స్ ఫీడర్ పైన లోడ్ తగ్గించుట కోసం బాలాజీ హిల్స్ లో నూతన 11కేవీ ఫీడర్ ఛార్జ్ చేయడం జరిగింది. దీని వలన ఈ వేసవి కాలంలో విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం తలెత్తదని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. బాలాజీ హిల్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన 11 కెవి ఫీడర్ ను విద్యుత్ శాఖ అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డి.ఈ.సుబ్బా రావు, డి ఈ టి ఆర్ ఇ కె.వి.ఎన్.రెడ్డి, ఆపరేషన్ ఏ.డి.ఈ.రవీందర్, ఏ.డి.ఈ.లైన్స్ ప్రశాంత్, ఏ.ఈ.చిల్కానగర్, వినయ్ కుమార్ రెడ్డి, ఏఈ బోడుప్పల్ వేణు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్ డి ఓ



**తూప్రాన్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** తూప్రాన్ మండలం వెంకటాయిపల్లి గ్రామంలోని పీపీసీ కేంద్రాన్ని ఆర్ డి ఓ జయచంద్ర రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలోనీ పంట సేకరణ విధానం, నాణ్యత పరీక్షలు, చెల్లింపు ప్రక్రియపై సమగ్రంగా పరిశీలించారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరుగుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో ఉన్న సిబ్బందితో మాట్లాడిన రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ధాన్యం కొనుగోలు సేకరణ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని సూచించారు. ముఖ్యంగా కేంద్రంలో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఇందులో మండల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు తనిఖీలో పాల్గొన్నారు.

కలం నిఘా



# తడి పొడి చెత్తపై అవగాహన



**తూప్రాన్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆదేశాల మేరకు తడి పొడి చెత్త వేరు చేయు విధానాన్ని తెలియజేస్తూ తదుపరి వచ్చే ప్రయోజనాల గురించి మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చింతల మధు వీరితోపాటు సానిటరీ ఇన్స్పెక్టర్ మన్నే భాస్కర్ ఆధ్వర్యంలో 16వ వార్డ్ యందు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి పూర్తి విషయాన్ని తెలియజేశారు, ఇందులో జవాన్ లు ఇర్ఫాన్, వినోద్, 16వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కాలనీలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టండి



**మేడ్చల్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో గత 15 సంవత్సరాల కిందట నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని, డ్రైనేజీ నీళ్లు రోడ్లపైకి రావడంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని, ప్రజలు నిత్యం అనారోగ్యం పాలవుతున్నారని, దోమలతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి ని కలిసి నూతన డ్రైనేజీని వెంటనే నిర్మించి తమ సమస్యను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి,బాలేష్,రామ రావు, రామచంద్ర రావు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్ మెట్ లో కాంగ్రెస్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర



**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధి అబ్దుల్లాపూర్ మెట్టు మండల కేంద్రంలో జై భాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, ఇబ్రహీంపట్నం కార్యక్రమం ఇంచార్జ్ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని అబ్దుల్లాపూర్ మెట్ చౌరస్తా నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సీహెచ్.భాస్కర్ చారి, మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ బింగి దాసు గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సాయి గీత ఆశ్రమంలో ఉచిత కంటి శిబిరం



**గుండ్ల పోచంపల్లి, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సాయి గీత ఆశ్రమంలో నేటి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత కంటి ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు తెలియజేశారు. ఈ వైద్య శిబిరం కంటి సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించడానికి, నేత్ర ఆరోగ్యాని ప్రోత్సహించడానికి ఏర్పాటు చేయబడిందని తెలిపారు. నిపుణులైన నేత్ర వైద్యులతో పరీక్షలు చేయించి అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సమీప గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఇంటి పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించండి



**చిట్వేలి, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** ప్రజలు సకాలంలో ఇంటి పన్ను చెల్లించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని చిట్వేలు మండల అభివృద్ధి అధికారి మోహన్ కోరారు. శనివారం చిట్వేలు ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశానుసారం గ్రామ కార్యదర్శులు గ్రామాలలో ఇంటి పన్ను వసూలు చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామం లోని ప్రతి ఒక్కరూ వారు నివాసం ఉన్న ఇంటికి పన్ను చెల్లించాలని, లేని యెడల వారికి నోటీసు ఇవ్వడం జరుగుతుందన్నారు.

# బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాలేరు



**అంబర్ పేట, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** వరంగల్ లో ఆదివారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అంబర్ పేట నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని సీనియర్ పార్టీ నాయకుడు, ఉద్యమకారుడు కారంగుల లింగారావు ఆధ్వర్యంలో శనివారం అంబర్ పేట డివిజన్ లోని అలీకేఫ్ చౌరస్తాలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మున్సిపల్ డివిజన్ల నుంచి పెద్ద సంఖ్యలో సభకు తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. సభాస్థలికి వెళ్లేందుకుగాను తగినన్ని బస్సులను, కార్లను సమకూర్చుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ శిరీష, కారంగుల లింగారావు, సిద్దు ముదిరాజ్, రామారావు యాదవ్, ఎర్రబోలు నరసింహా రెడ్డి, శ్రీరాములు ముదిరాజ్, అబ్దుల్ మాలిక్, కాళిదాస్, శ్రీకాంత్, ప్రకాష్ శ్రీనివాస్ గుప్తా, బాలచందర్, సింగజోగి శ్రీనివాస్, సురేష్ గౌడ్,జగత్ సింగ్,వెంకటేష్, నరేందర్ ముదిరాజ్, ఇంద్ర, ఆకుల మలేష్, గుర్రం సాయి తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటులో కాంగ్రెస్ బిజెపి ఘర్షణ

### పోలీస్ స్టేషన్ కు చేరిన పంచాయితీ



**సంగారెడ్డి, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** పేదల అభ్యున్నతి కొసం పని చేస్తున్నామని ప్రభుత్వం చెప్పు కోస్తుంది. కానీ సంగారెడ్డి పట్టణంలో పేదల పై ఆక్రోషం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. వేసవి కాలం లో ప్రజల దాహార్తిని తీర్చడంలో స్వచ్ఛంద సంస్థల సేవకులు, రాజకీయ పార్టీలు సామాజిక సేవలో ముందుంటాయి. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు కౌన్సిలర్ మందుల నాగరాజ్ మాట్లాడుతూ సమాజ సేవలో ఎల్లా వేలల్లో బిజెపి సహాకారం అందిస్తుంది అన్నారు. కాని సంగారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వింత ధోరణికి తెర లేపుతుందని ఆరోపించారు. పుట్ పాత్ స్థలంలో నిరుపేదలు తమ కుటుంబాలను చిన్న చిన్న వ్యాపారం పెట్టుకొని పోషించు కుంటున్నారు. పట్టణం లో ఐబీ వద్ద గడిచిన ఆరు నెలలుగా పేద కుటుంబం ఫాస్ట్ ఫుడ్ టిఫిన్ సెంటర్ ఏర్పాటు చేసుకొన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్య మంత్రి సంగారెడ్డి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడి ఫ్లెక్సీ ఏర్పటు చేయాలనీ కోరడంతో ఆ పేద కుటుంబం అక్కడ టిఫిన్ సెంటర్ ఏర్పటు చేయలేదు. మరుసటి రోజు ఐబీ గేటు వద్ద టిఫిన్ సెంటర్ ఏర్పాటు చేయడానికి వెళ్లారు. అక్కడ కాంగ్రెస్ నాయకులు ఆ పేద కుటుంబం పై కన్నెర్ర చేశారు. మా ఇల్లు సేవా సంస్థ వ్యవస్థపాకుడు అనంతకిషన్ అతని అనుచరులు ఆ టిఫిన్ సెంటర్ ఏర్పాటు చేయకూడదని యజమాని సంతోష్ హుకుం జారీ చేశారన్నారు. అతను బిజెపి నాయకులకు సమాచారం ఇవ్వడం తో అక్కడి చేరుకోని పేదలు బతికే స్థలం మీరు ఎందుకు చలి వేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. మరో స్థలంలో ఏర్పటు చేసుకోవాలని బిజెపి కౌన్సిలర్ నాగరాజు కాంగ్రెస్ నాయకులకు సూచించారు. అంతలో కాంగ్రెస్ ససే మీరా అనడటంతో కాంగ్రెస్ బిజెపి కార్యకర్తలు ఒకరి పై ఒకరు వాగ్వివాదానికి దిగారు దిగారు. కాంగ్రెస్ కార్యకర్త ఒకరు దుర్భాషలాడటంతో ఒకరిపై ఒకరు చేయి చేసుకోవడంతో పోలిస్టేషన్ కు చేరారు. పోలీసులు ఇద్దరిని శాంతింప చేశారు. పేదలు బ్రతికే స్థలం లో పెదలే ఉండలని బిజెపి కౌన్సిలర్ పట్టుబట్టారు. బిజెపి పెదల పక్షన పోరాటం చేస్తుందని తెలిపారు. పోలీసులు జ్యోకం చేసుకోవడం తో సమస్య సద్దు మనిగింది. అధికారులు ఎవరికి అవకాశం కల్పిస్తారో వేచి చూడాలి.

# సూపర్ 6 పేరుతో చంద్రబాబు ఘరానా మోసం

### వైసీపీ సమన్వయకర్త భూమన అభినయ్



తిరుపతి ఏప్రిల్ 26(నిఘా న్యూస్): ఎన్నికల ముందు సూపర్ 6, హామీలతో ప్రజలను మభ్యపెట్టిన కూటమి ప్రభుత్వం, పదిమాసాలు గడిచినా ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదు. తిరుపతిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త భూమన అభినయ్ ఓ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని వివరించారు. ఈ పదినెలల్లో మీకు దక్కాల్సిన లాభం ఎంత మీరు మోసపోయిన మొత్తం ఎంత అన్నది స్పష్టంగా ప్రజలకు తెలియజేశారు. ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడుతూ సూపర్ 6 హామీల్లో భాగంగా మీకు తల్లికి వందనం లో భాగంగా ప్రతి పిల్లవాడికి 15 వేలు అందుతున్నాయా నిరుద్యోగ భృతిగా మూడు వేలు అందుతుందా ఉచిత బస్ ప్రయాణం అమలైందా ఇంటికి మూడు సిలిండర్లు ఇచ్చారా, అన్నదాత సహాయం పేరుతో రూ. 20 వేలు ఇచ్చారా, మహిళ శక్తి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ. 1500 ఇస్తున్నారా అంటూ ప్రశ్నించారు. ప్రతి ఇంటికీ వారు పొందాల్సిన మొత్తం సొమ్ము లెక్క వేసి, ఇంత మొత్తాన్ని కూటమి ప్రభుత్వం మిమ్మల్ని మోసం చేసింది" అని వివరించారు. ఎవరైనా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు వస్తే, ఈ లెక్కలు చూపించి మీ డబ్బులు ఎప్పుడు వస్తాయో నిలదీయండి, అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లోని ప్రజలందరూ తమకు ప్రభుత్వం నుంచి రావలసిన డబ్బులు లెక్కించుకోడానికి ఒక వెబ్ పేజిని కూడా ఆయన విడుదల చేశారు.

# హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్

### హజ్ కమిటీ చైర్మన్ హుస్రు పాషా బాయబాని



**హైదరాబాద్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ విజయవంతం అయిందని హజ్ కమిటీ చైర్మన్ హుస్రు పాషా బాయబాని సంతోషం వ్యక్తం చేశారు. గోల్కొండ ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హజ్ కమిటీ చైర్మన్ హుస్రు పాషా బాయబాని. ఆర్.ఎం.ఓ. డాక్టర్ రాకేష్ తో కలియ తిరుగుతూ వ్యాక్సినేషన్ శిబిరాన్ని పరిశీలించారు. వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతం కావడంతో సంతోషం వ్యక్తం చేశారు. కీళ్ల ఎముకల వైద్యనిపుణులు, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ హుమెరా నౌషిన్ శిబిరంలో వైద్య సేవలు అందించారు. గోల్కొండ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పద్మ మాట్లాడుతూ గోల్కొండ క్లస్టర్ సీనియర్ ప్రజా అధికారి డాక్టర్ మురళీధర్ సూచనల మేరకు వైద్య సిబ్బంది హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. సోమవారం నుండి వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. మొత్తం 702 మంది హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ వైద్య శిబిరం ఇన్చార్జ్ ఎం.డి.హబీబ్, పి.హెచ్.ఎన్.మణిమాల, ఆరోగ్య కార్యకర్తలు రజిని, భారతి, మేల్ ఏఎన్ఎం (మలేరియా విభాగం) జాహిద్, జమియత్ ఉల్మా హల్ క్యుఅ టోలిచౌకి స్వచ్ఛంద సంస్థ ఇంచార్జ్ ఎండి హాఫీజ్, సభ్యులు, డాక్టర్లు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు చిలుకా నగర్ కురుమ సంఘం ఎన్నికలు

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** చిలుకానగర్ కురుమ సంఘం ఎన్నికలు ఉప్పల్ బీరప్ప గడ్డలోని బీరప్ప స్వామి దేవాలయంలో నేటి ఆదివారం ఎన్నికలు జరుగనున్నాయి. ఉప్పల్ జోన్ పరిధిలో గల చిలుకానగర్ డివిజన్ ఎన్నికలలో ప్రతిఒక్క సభ్యుడు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర కురుమ సంఘం ఎన్నికల అధికారి గొరిగే కృష్ణ కురుమ,ఎన్నికల అధికారులు డాక్టర్ కంకాల ఎలేందర్ కురుమ,కడకంచి ఎట్టి కురుమ, తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ జరుగుతుందని తదనంతరం ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. కురుమ కులస్తులు కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకొని కురుమల ఐక్యత చాటాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు



**వలిగొండ, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం నర్సాపురం కారు అదుపుతప్పి పల్టీ కొట్టిన ఘటనలో యువకునికి తీవ్ర గాయాలు అయిన ఘటన మండల పరిధిలోని నర్సాపురం గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా శెనిగపురం కు చెందిన భూక్యా సతీష్ (20) ఇంటినుండి కారులో హైదరాబాద్ కు వెళుతుండగా నరసాపురం సమీపంలోని మూలమలుపు వద్ద కారు అదుపు తప్పి కల్వర్టు పైనుండి గుంతలోపడి పల్టీలు కొట్టడంతో సతీష్ కారులోనుండి కింద పడిపోయాడు. కిందపడిపోయిన సతీష్ కు తీవ్ర గాయాలు అయ్యాయి.ప్రమాదాన్ని గమనించిన గ్రామస్తులు 108 కు సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లి క్షతగాత్రున్ని వైద్యం నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు.

# ప్రభుత్వ భూములకు.. ఫెన్సింగ్ వేసి సిసి కెమెరాలను ఏర్పాటు చేయండి

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**అమీన్‌పూర్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** అమీన్‌పూర్ మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను రక్షించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండలంలోని 993 సర్వే నంబరులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ భూములు ఆక్రమణకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించిన భూముల వద్ద బోర్డులు ఏర్పాటుచేయాలని, భవిష్యత్తులో ఎటువంటి అక్రమాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అలాగే గుర్తించిన ప్రభుత్వ భూముల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మున్సిపల్ పరిమితిలో ఉన్న భూముల్లో ఫెన్సింగ్ చేసి రక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డీఓ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, సర్వే విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# కాళేశ్వరం ఎండీపై ఏసీబీ కేసు

### ఆదాయానికి మించి ఆస్తుల గుర్తింపు



**హైదరాబాద్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** కాళేశ్వరం కార్పొరేషన్ ఎండి భూక్యా హరిరామ్ పై ఏసీబీ కేసు నమోదు చేసింది. ఆదాయానికి మించి ఆస్తులున్నాయనే ఆరోపణలతో 14 చోట్ల దాడులు జరిపింది. తనిఖీల్లో షేక్పేట్, కొండాపూర్లో విల్లాలు, శ్రీనగర్, మాదాపూర్, నార్సింగిలో ఫ్లాట్లు, అమరావతిలో స్థలం, మర్కూక్లో 28 ఎకరాలు, బొమ్మలరామారంలో 6 ఎకరాల ఫామ్ హౌస్, శ్రీనగర్ కాలనీలో 2 ఇళ్లు, కొత్తగూడెంలో బిల్డింగ్, బీఎండబ్ల్యూ కారు, బంగారం, బ్యాంకు డిపాజిట్లు గుర్తించారు.

# ఆరోగ్య పరీక్షలతోనే గర్భిణీల సుఖ ప్రసవం

### ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్.అఫ్ షాన్ అంజుం



**హైదరాబాద్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** మహిళలు గర్భం దాల్చిన నాటినుండి డాక్టర్లను సంప్రదించడం తప్పనిసరి అని ప్రసూతి వైద్య విభాగపు అధికారిణి డాక్టర్ అఫ్ షాన్ అంజుం, ప్రసూతి వైద్య నిపుణులు సివిల్ సర్జన్ డాక్టర్ కౌసర్ అస్రా స్పష్టం చేశారు. సంబంధిత డాక్టర్లు.గర్భాధారణ (ప్రెగ్నెన్సీ టెస్ట్) చేయించి గర్భధారణను నిర్ధారిస్తారని పేర్కొన్నారు. నగరంలోని గోల్కొండ ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.పీ.వీ.శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మహిళలకు, బాలికలకు, గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, 24 గంటలు అత్యవసర వైద్య సేవలు అందుతున్నాయని వివరించారు. గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు చేయడానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలియజేశారు. గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు, స్కానింగ్ పరీక్షలు చేయడంతో తల్లి ఆరోగ్యంతో పాటు గర్భాశయంలోని పిండం ఆరోగ్యం తెలుస్తుందని పరీక్షల ఆవశ్యకత వివరించారు. రక్త పరీక్షల్లో హిమ గ్లోబిన్ శాతం, థైరాయిడ్, తదితర అనారోగ్య సమస్యలు ఉంటే తెలుస్తుందని తెలిపారు. పరీక్షల ఫలితాలను బట్టి వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. మూడవ నెలలో 11,13వ వారాల మధ్య ఎన్.టి.స్కాన్, పరీక్షలు, 20వ వారంలో టీఫా స్కానింగ్ పరీక్షలు తప్పనిసరి చేయించుకోవాలని సూచించారు. టీఫా స్కానింగ్ పరీక్షలతో పిండం ఆరోగ్యం, అవయవాల లోపాలు తెలుస్తాయని స్పష్టం చేశారు. 7వ, 8వ నెలలో ప్రతి 15 రోజులకు ఒకసారి సంబంధిత డాక్టర్లను సంప్రదించడం అవసరం అన్నారు. 9వ నెల మొదలైనప్పటి నుంచి ప్రసవం వరకు ప్రతి వారం సంబంధిత డాక్టర్లను సంప్రదించడం శ్రేయస్కరమని తెలిపారు. 7వ నెలలో, 9వ నెలలో గ్రోత్ స్కాన్, రక్త పరీక్షలు చేయించుకోవలసి ఉంటుందని పేర్కొన్నారు. పైన సూచించిన ఆరోగ్య పరీక్షలతో పాటు మూడవ నెల తర్వాత టీ.డి.ఎ.పి టీకా తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో పాటు గర్భధారణ నిర్ధారణ అయినప్పటి నుండి గర్భిణీ స్త్రీలు మూడు నెలల వరకు ఫోలిక్ యాసిడ్ మాత్రలు, కాల్షియం మాత్రలు వాడాలి, నాలుగవ నెల నుండి ఐరన్ మాత్రలు తప్పనిసరి వాడాలని పునరుద్ఘాటించారు. పోషక విలువలు కలిగిన ఆహారం సమయానుసారంగా, సమతుల్యంగా భుజించాలని వెల్లడించారు. అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి నెల గర్భిణీ స్త్రీలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం తో ముందస్తుగా అనారోగ్య సమస్యలు గుర్తించి తగిన చికిత్స అందించడం జరుగుతుందని స్పష్టంగా వివరించారు. బిపి, షుగర్ వంటి అనారోగ్య సమస్యలు ఉంటే అదుపులో ఉంటాయని అన్నారు. ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేస్తే శరీరంలో ఉండే అనారోగ్య సమస్యలను గుర్తించకపోవడంతో, సరి అయిన సమయానికి చికిత్స అందక ఆరోగ్యం క్షీణించి రోగాల స్థాయి పెరిగి తల్లికి శిశువుకు ప్రాణాంతకం అయ్యే పరిస్థితి దాపురిస్తుందని సూచించారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి సురక్షితమైన సుఖప్రసవం అయ్యేవరకు సంబంధిత డాక్టర్లను సంప్రదిస్తు, డాక్టర్ల సూచనల ప్రకారం క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకుని సాధారణ ప్రసవానికి సిద్ధమై ఆరోగ్య కేంద్రానికి సందర్శిస్తారని ఆకాంక్షించారు. గోల్కొండ ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో తమతోపాటు, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్.శ్రీ లక్ష్మి, డాక్టర్.జరీన్, డాక్టర్.శోభ గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు.



సిద్దిపేట జిల్లా మర్కూర్ మండల్ నర్సన్నపేట గ్రామంలో గ్రామానికి చెందిన కానుగంటి చంద్రారెడ్డి తన చిన్న కుమారుడైన మైపాల్ రెడ్డి, కానుగంటి చంద్రారెడ్డి పేరు మీద ఉన్న భూమి ఆయన మతి సిమ్మితంలేని వ్యక్తి ని ఇంటి దగ్గర నుండి హైదరాబాదులోని ఆక్సికేర్ హాస్పిటల్స్ కి తీసుకెళ్తానని ఇంటి దగ్గర చెప్పి మాయ మాటలు చెప్పి ఇంటిదగ్గర ఎవరు లేని సమయంలో కారులో మర్కుక్ ఎమ్మార్వో ఆఫీస్ కి తీసుకవెల్లి అతని పేరు మీద ఉన్న వ్యవసాయ భూమి అక్రమంగా కుటుంబ సభ్యులకు తెలియకుండా కార్ లో కూర్చున్న వ్యక్తి దగ్గరికి వచ్చి దవాఖానాకు వచ్చినమని మాయ మాటలు చెప్పి అతని పేరు మీద ఉన్న వ్యవసాయ భూమి ని అక్రమంగా సంతకాలు పెట్టించుకున్న మైపాల్ రెడ్డి. దీనికి సాక్షిగా గంగాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి బాలరాజు యాదవ్ తండ్రి కృష్ణమూర్తి,వీరి పైన చట్టరీత్యా చర్య తీసుకోవాలని ఏసీబీ వారిని కలిసిన కానుగంటి నారాయణరెడ్డి ఫిర్యాదు చేయగా ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు.

-సిద్దిపేట, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):

## అనాధ ఆశ్రమంలో అన్నదానం

### సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహణ




**మధిర, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** మైలవరం జోషిత్ పుట్టినరోజు వేడుకలను మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్ కె పౌండేషన్ అనాధ ఆశ్రమంలో శనివారం ఘనంగా నిర్వహించారు.జోషిత్ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు జోషిత్ మాతృమూర్తి మైలవరం లక్ష్మి సుజాత అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు పల్లపోతు ప్రసాదరావు మాట్లాడుతూ,జోషిత్ పుట్టినరోజు సందర్భంగా మైలవరపు లక్ష్మి సుజాత సేవా సమితి ఆధ్వర్యంలో వృద్ధాశ్రమలో అన్నదాన నిర్వహించడం అభినందించదగిన విషయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో చల్లా సత్యనారాయణ, వందనపు శ్రీనివాసరావు,కుంచం కృష్ణారావు,వంగ వేటి రాజశేఖర్,ఎస్కె ఖాదర్,దాచేపల్లి రాము,చలువాది కృష్ణమూర్తి, ఓట్టే సైదులు,గాలి ప్రసాద్,జల్లా రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సంఘం డైరీ బీమా అందజేత



**బెల్లంకొండ, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** మృతుని కుటుంబానికి సంఘం డైరీ నరసరావుపేట జోనల్ మేనేజర్ కె.నరేష్ బాబు 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఇటీవల కాలంలో మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన విశాలాంధ్ర శ్రీనివాస రెడ్డి తండ్రి వజ్రాల సుబ్బారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు.అతను వెన్నా సీతారామిరెడ్డి నిర్వహిస్తున్న సంగం డైరీ పాల సేకరణ కేంద్రంలో సభ్యుడు కావడంతో దూళిపాళ్ల వీరయ్య చౌదరి (డివిసి) ట్రస్టు ద్వారా ఖాతాదారుల సంక్షేమ నిధి నుండి మృతుని భార్య వజ్రాల నారాయణమ్మ నామినీ కావటంతో ఆమె కుటుంబానికి ఆర్థికంగా సహాయపడేందుకు రూ.60వేల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును శనివారం ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్డి పాలెం ఎమ్ సి సి మేనేజర్ కె.శ్రీనివాసరావు, సూపర్వైజర్లు సుదీర్ బాబు, సాయి తేజ, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు బద్దూరి వీరారెడ్డి, యువ నాయకులు బద్దూరి వెంకటకృష్ణారెడ్డి, రేషన్ డీలర్ వెన్న శ్రీనివాస రెడ్డి, బూతుకూరి గోవిందరెడ్డి, ఎర్రబద్దూరి సుబ్బారెడ్డి, తిప్పిరెడ్డి కిచ్చారెడ్డి, చావలి ఎరుకలయ్య, చావలి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# రైతులకు చుట్టంగాభూ భారతి చట్టం

### ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా రూపొందించన భూ భారతి చట్టంపై ఆలేరు తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ధరణి వల్ల రైతులు భూమి యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటికీ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం భూభారతితో సులభంగా పరిష్కార అవుతుందన్నారు ధరణి రిజిస్ట్రేషన్ లో పొరపాటు జరిగిన సరిదిద్దుకునే అవకాశం ఉండేది కాదని రైతులు పేదలు కోర్టు చుట్టు తిరగవలసి వచ్చేదని అన్నారు. ధరణి అన్నదమ్ములు కుటుంబ సభ్యులు మధ్య తగాదాలు పెట్టిందని పొలాల గేట్ల కాడ గొడవలు రక్తపాతంతో ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితిలు సృష్టించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి డిసిసి అధ్యక్షుడు అండేం, సంజీవరెడ్డి,వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్ జిల్లా కలెక్టర్ హనుమంతరావు, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డిఓ వీరారెడ్డి ఆలేరు తహసిల్దార్ అంజిరెడ్డి,ఆలేరు డిప్యూటీ తహసిల్దార్ సందీప్ కుమార్ యాదగిరిగుట్ట ఏసిపి రమేష్, సీఐ ఏడుకొండలు, ఆలేరు ఎస్సై రజినీకర్ రెడ్డి ఆలేరు నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్,మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎజాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు గుట్ట మండల్ పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు తుంగ కుమార్ కంతి మహేందర్ ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తుంగ కుమార్, మాజీ ఎంపీటీసీ ఆరే ప్రశాంత్ గౌడ్ ఆలేరు మండలంలోని వివిధ గ్రామాల నుండి రైతులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచంతో పోటీపడేలా విద్యార్థులు ఎదగాలి






- పీర్జాదిగూడలో ఉప్పల్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ దశాబ్ది ఉత్సవాలు
- హాజరైన ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** విద్యార్థులకు ఉపాధ్యాయులు మార్గదర్శకులని, దేశభవిష్యత్తు, నిర్మాణం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉన్నదని, విద్యతోనే దేశం అభివృద్ధి చెందుతుందని మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉప్పల్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వ సభ్య సమావేశం, దశాబ్ది ఉత్సవాలలో ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి,ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, మాజీ మేయర్ వెంకట్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీ విద్యా రంగాన్ని మార్చివేసింది, ఇది ఉపాధ్యాయుల పాత్రను కూడా అభివృద్ధి చేసింది. విద్యార్థులను భవిష్యత్ శ్రామిక శక్తికి అనుగుణంగా సిద్ధం చేయడానికి, ఉపాధ్యాయులు సాంకేతికతను పాఠ్యాంశాల్లో సమర్థవంతంగా అనుసంధానించాల్సిన అవసరం ఉంది. ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనాలి, సాంకేతిక వనరులను ఉపయోగించాలి, విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపకల్పన చేయడంద్వారా విద్యార్థులు భవిష్యత్తులో విజయవంతమవుతారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, సింగిరెడ్డి పద్మారెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకుల వనజ, కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ దాడులకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** యాదగిరిగుట్ట మండలం మండల కేంద్రంలోని వంగపల్లి గ్రామంలో వంగపల్లి చౌరస్తా దగ్గర పహల్గాం ఉగ్రవాద దాడులకు నిరసనగా వంగపల్లి గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ఆలేరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ రేగుబాల నరసయ్య గుట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్ వంగపల్లి గ్రామ ప్రజలు కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొని ఉగ్రవాద దాడుల్లో మరణించిన హిందువులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మౌనం పాటించారు.

# ప్రభుత్వ బడులను కాపాడుకుందాం



### టీఎస్ యుటిఎఫ్ సమావేశంలో నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉచితంగా చదువుకునేందుకు అవకాశం ఉన్న ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ సమాజంలో అందరిపై ఉందని నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్ అధ్యక్షతన నార్సింగిలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు జరుగుతున్న సమావేశాలకు అతిథిగా విచ్చేసి తన సందేశాన్ని ఇచ్చారు.కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకై టీఎస్ చేస్తున్న కృషిని కొనియాడారు.ప్రతి ఉపాధ్యాయుడు తన పాఠశాలల్లోని పిల్లలను తన సొంత పిల్లలుగా భావించి వారికి ప్రేమతో, ఇష్టంతో పాఠాలు చెప్పాలన్నారు. అందరికీ సమానమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని, కనీస వసతులు కల్పించాలని నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. తగిన విధంగా స్థలాలు లేని పాఠశాలలకు స్థలాలు కూడ కేటాయించాలని కోరారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు స్పందిస్తూ మా ప్రభుత్వం,ప్రభుత్వ బళ్ళను బలోపేతం చేసేందుకు తగిన విధంగా కృషి చేస్తుందన్నారు.వ్యక్తిగతంగా నేను కూడ నిరంతరం బళ్లకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో గుడ్డి మల్కాపుర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తల్లారి మల్లేష్, టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటప్ప, రాష్ట్ర కమిటీ సభ్యులు జగన్నాథ శర్మ,రఘుపాల్, సుగంధ జిల్లా కార్యదర్శులు భగవంత్ రాజ్ నర్సిములు గౌడ్, బి.బుగ్గ రాములు, బొడ్డుపల్లి రాములయ్య గండిపేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండి మాజీద్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.


## మత్తు పదార్థాలు ప్రాణాంతకం

### క్రోసూరు ఎక్సైజ్ సీఐ తులసి




**బెల్లంకొండ, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** మండలంలోని వెంకటాయపాలెం గ్రామంలో నాటు సారా తాగి ప్రాణాలు పోగొట్టుకోకండి అవేర్నెస్ ప్రోగ్రాం క్రోసూరు ఎక్సైజ్ సీఐ తులసి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ తులసి మాట్లాడుతూ నాటు సారా గంజాయి డ్రగ్స్ సేవించడం వల్ల ఆరోగ్యానికి కలిగే దుష్పరిమానాలను వివరించారు. మదకద్రవ్యాలు సేవించి వారి జీవితాలను నాశనం చేసుకోకూడదని తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలకు నాటు సారా పై అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పురవీధులు తిరిగి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.
యుయుయుయుయుయుయుయు–

## మరికల్ పిఎస్ పరిధిలో పోలీసు జాగిలంతో తనిఖీలు



**నారాయణపేట, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** నారాయణ పేట జిల్లా మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదే శాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిం చడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి, అక్రమ రవాణా జరగకుండా మరికల్ లో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా కిరాణా షాపులలో, బస్టాండ్ లో, అనుమానంగా ఉన్న చోట, ఇటుక బట్టి ల వారు పనిచేసే చోట, పన్ షాప్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుతది అని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మరికల్ పోలీసులు, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారుని కలిసిన.. ముదిరాజ్ సంఘాల రాష్ట్ర నేతలు

### ముదిరాజ్ ల సమస్యలపై చర్చ



**హైదరాబాద్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులకు అన్యాయం జరుగుతుంది అనే విషయంపై ముదిరాజులను బీసీ(డి) నుంచి బీసీ(ఏ) అంశంపై మేమెంతో మాకు అంత సమన్యాయం జరిగే విధంగా చూడాలని తెలంగాణ రాష్ట్రంలోని ముదిరాజు సంఘాల నాయకులు శనివారం ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మెదక్ పార్లమెంట్ ఎంపీ కాంటెస్ట్ కాంగ్రెస్ నాయకులు నీలం మధు తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మత్స్యశాఖ కార్మికుల కు అన్యాయం జరుగుతుందని వారికి న్యాయం చేసే విధంగా చూడాలని తెలంగాణ ముదిరాజ్ భవన్ కోసం నిధులను మంజూరు చేయాలని తెలంగాణ ముదిరాజ్ భవన్ కల సార్థకం అయితే ముదిరాజు యువత విద్యా పరంగా ప్రయోజనాలు పొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగినటువంటి ముదిరాజులు నేడు ఆర్థిక పరిస్థితులు సానుకూలించక ఆర్థికంగా ఎదగలేక పోతున్నారు. కావున రాబోయే రోజుల్లో ముదిరాజులకు న్యాయం జరిగే విధంగా చూడాలని తెలంగాణ రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులు ముదిరాజులకు కేటాయించాలని ముదిరాజు జనాభా ప్రాతిపదికన ముదిరాజులకు సమన్యాయం జరిగే విధంగా చూడాలని వారు కోరారు. ఈ విషయంపై ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి త్వరలో పెద్దలతో మాట్లాడి ముదిరాజులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని ఆయన సానుకూలంగా స్పందించారు. రాబోయే కొద్ది రోజుల్లో అన్ని ముదిరాజ్ కుల సంఘాల నాయకులతో చర్చ జరిపి తెలంగాణ ముదిరాజ్ భవనం ప్రాంగణంలో భారీ బహిరంగ సభ నిర్వహించి ప్రభుత్వానికి కృతజ్ఞత సభను ఏర్పాటు చేయడానికి ముదిరాజ్ నాయకులు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టు సంఘం రాష్ట్ర వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు బలరాం ముదిరాజ్ తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టు సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చింతల నీలకంఠం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బోయిన శ్రీనివాస్ ముదిరాజ్, జేఏసీ చైర్మన్ డాక్టరేట్ వినోద్ కుమార్, తెలంగాణ ఇండస్ట్రీయలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు మర్రి ప్రభాకర్ ముదిరాజ్ ,సీనియర్ అడ్వకేట్ డిఎల్ పాండు ముదిరాజ్ మహాసభ నాయకులు గొడుగు శ్రీనివాస్ గుండ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్, ఉప్పరి నారాయణ సీనియర్ పాత్రికేయులు ముదిరాజ్ నాయకులు ఓయూ విద్యార్థి నాయకులు సంతోష్ శివ ముదిరాజ్ కోట్ల శ్రీనివాస్ ముదిరాజ్ జీకే ముదిరాజ్ బొక్క శ్రీను ముదిరాజ్ ముదిరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సభను బహిష్కరించాలి

### కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హనుమకొండ,ఏప్రిల్26(నిఘా న్యూస్):** వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ సభను వరంగల్ ప్రజలు బహిష్కరించాలని అన్నారు శనివారం వరంగల్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో బీఆర్ఎస్‌పై రాజేందర్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో వరంగల్‌ను విధ్వంసం చేశారని ఆరోపించారు. వరంగల్ జిల్లాను ఆరు ముక్కలు చేశారని మండిపడ్డారు. వరంగల్‌కు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. సభను పాత కరీంనగర్ జిల్లా.. ఇప్పటి హనుమకొండ జిల్లాలో పెట్టుకుని ఛలో వరంగల్ అంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ సభకు వరంగల్‌కు ఏం సంబంధమని నాయిని రాజేందర్ రెడ్డి ప్రశ్నించారు.

## ఘనంగా మేడే వేడుకల నిర్వహణ

### సిఐటియు జిల్లా నాయకుల వెల్లడి

**కడప,ఏప్రిల్26(నిఘా న్యూస్):** జిల్లా వ్యాప్తంగా మే ఒకటో తేదీ నిర్వహించే మేడే వేడుకలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు రెడ్డి, మనోహర్ పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ కార్మికులు, నాయకులు 36 మండలాల్లో జెండాలు ఆవిష్కరించాలని తెలిపారు. ర్యాలీ, సభలు నిర్వహించాలని చెప్పారు. కార్మికవాడల్లో పట్టణాల్లో, నివాస ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 8 గంటల పని దినాన్ని కాలరాయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఉన్న ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల కార్యక్రమాలకు విభజించారని గుర్తు చేశారు. ఈ హక్కును కాలరాయడం దుర్మార్గమని చెప్పారు. 12 గంటల పని దినాన్ని అమలు చేయడానికి కార్మిక చట్టాలను రద్దుచేసి 4 కోడ్స్ తీసుకురావడం దారుణమని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టు-కుని మే 20న లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. 1886 అమెరికాలోని చికాగో నగరంలో ప్రాణాలకు తెగించి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీరియం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి లక్ష్మీదేవి, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య, జిల్లా కమిటీ- సభ్యులు గోపి, పవన్, కొండయ్య పాల్గొన్నారు.

## హర్యానాలో దారుణ ఘటన

### చిన్నారిని చంపి..తల్లిపై సామూభిక అత్యాచారం

**చండీగఢ్,ఏప్రిల్26(నిఘా న్యూస్):** రేపిస్టులు దారుణానికి ఒడిగట్టారు. బిడ్డను చంపి తల్లిపై సామూహిక అత్యాచారం చేసిన ఘటన హర్యానాలోని జీంద్‌లో కలకలం రేపింది. జరిగింది. గత మంగళవారం రాత్రి భర్త లేని సమయం చూసి గుడిసెలోకి నలుగురు దుండగులు చొరబడ్డారు. ముగ్గురు పిల్లలతో కలిసి నిద్రపోతున్న తల్లి పై దాడి చేశారు. ఆమెతోపాటు అయిదేళ్ల చిన్నారిని పక్కనే ఉన్న చెత్తకుప్ప వద్దకు ఎత్తుకెళ్లారు. అక్కడ చిన్నారి గొంతునులిమి హత్య చేసి చెత్త కుప్పలో పడేశారు. బాధితురాలిపై నలుగురూ అత్యాచారానికి పాల్పడ్డారు. తర్వాత అపస్మారక స్థితిలో ఉన్న మహిళను అక్కడే వదిలేసి పారిపోయారు. చిన్నారి మృతదేహం రాత్రంతా చెత్తకుప్పలోనే ఉంది. గురువారం స్పృహలోకి వచ్చిన మహిళ జరిగిన దారుణాన్ని పోలీసులకు వెల్లడించింది. నిందితుల్లో అమిత్ అనే వ్యక్తితోపాటు-ముగ్గురు మైనర్లు ఉన్నట్లు ఎస్.ఐ. యశ్‌వీర్ తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

## తమిళనాట దారుణ టన

### వివాహేతర సంబంధంతో చిన్నారి హత్య

**చెన్నై,ఏప్రిల్26(నిఘా న్యూస్):** మ వివాహేతర సంబంధానికి అడ్డం వస్తోందని ఆగ్రహించిన ఓ తల్లి, ఆమె ముగ్గురు ప్రియులు రెండున్నరేళ్ల బాలికపై దాడి చేశారు. అంతటితో ఆగకుండా చిన్నారికి మద్యం తాగించి పడుకోబెట్టేందుకు యత్నించారు. దెబ్బలకు తాళలేక ఆ చిన్నారి మృతి చెందింది. తమిళనాడు తిరునల్వేలి జిల్లాలో జరిగిన ఈ ఘోరానికి సంబంధించిన వివరాలిలా వున్నాయి... దిసైవినై ద్వారంబట్టు ప్రాంతంలో శరత్, బృంద (25) అనే భార్యాభర్తలు నివసిస్తున్నారు. వేర్వేరు కులాలకు చెందిన వీరు నాలుగేళ్ల క్రితం ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. వీరికి దర్శిని (2) అనే కుమార్తె ఉంది. శరత్ కోవైలోని ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో బృంద కొంతమంది యువకులతో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ నేపథ్యంలో గత బుధవారం రాత్రి లింగసెల్వం, ముత్తుచుదర్, బెంజమిన్ అనే ముగ్గురు యువకులు బృందాను, ఆమె కుమార్తె దర్శినిని వాళతొట్టమ్ అనే ప్రాంతానికి తీసుకెళ్ళారు. ఆ తర్వాత దర్శినిని రోడ్డు పక్కనే కూర్చోబెట్టి బృందాతో గడిపేందుకు వెళ్లారు. ఆ సమయంలో చిన్నారి ఏడుస్తుండడంతో. తమకు అంతరాయం కలిగిస్తుందని ఆగ్రహించిన ముగ్గురు యువకులు, బృంద కలిసి ఆ చిన్నారి చేత బలవంతంగా మద్యం తాగించగా, కొద్దిసేపటికే ఆ చిన్నారి ప్రాణాలు విడిచింది. ఇంత జరిగినా ఏ మాత్రం దిగులు చెందని బృంద మరుసటి రోజు తన కుమార్తె అనారోగ్యంతో మృతి చెందినట్లు- నాటకమాడింది. భర్త, కుటుంబీకులు అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు బృందాను, ఆమె సన్నిహితులను తమదైన శైలిలో విచారించడంతో అసలు గుట్టురట్టయ్యింది. దీంతో ఆ నలుగురినీ పోలీసులు అరెస్టు చేశారు.

## పక్కింటి ఇల్లాలిపై కన్నేసి అత్యాచార యత్నం

### ప్రతిఘటించడంతో హత్య...ఆపై ఆత్మహత్య

**రాజన్నసిరిసిల్ల,ఏప్రిల్26(నిఘా న్యూస్):** సిరిసిల్ల జిల్లాలో దారుణ సంఘటన చోటుచేసుకుది. పక్కింటి మహిళపై ఓ వ్యక్తి అత్యాచారయత్నానికి పాల్పడి.. ఆ తర్వాత హత్య చేసి చంపేశాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. స్థానికుల వివరాల ప్రకారం.. జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో రేఖ అనే వివాహితను పక్కింట్లో ఉంటున్న శ్రీకాంత్ అనే వ్యక్తి హత్య చేసి తర్వాత ఆత్మహత్య చేసుకున్నాడు. రేఖ భర్త ఉద్యోగం కోసం దుబాయ్ వెళ్లాడు. మరోవైపు, శ్రీకాంత్ భార్య పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో చెల్లి అనే పిలిచే శ్రీకాంత్.. రేఖను ఇంట్లోకి వచ్చిన సమయంలో ఆమెపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. ఆమె ప్రతిఘటించడంతో కోడవలితో నరికి చంపాడు. తర్వాత భయంతో శ్రీకాంత్ ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్ట్ మార్టం కోసం రెండు మృతదేహాలను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు తెలిపారు. శ్రీకాంత్ ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడడంతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. దీంతో భారీగా పోలీసులు మోహరించారు.

# అమాయకులను పొట్టన పెట్టుకోవడం క్షమించరాని నేరం

### టీఎస్ యుటిఎఫ్ నాయకులు




**రాజేంద్రనగర్ ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** గండిపేట్ మండలంలోని నార్సింగి నందు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద టీఎస్యుటిఎఫ్, ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్ నందు పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మంది అమాయకులను పొట్టన పెట్టుకోవడం క్షమించరాని నేరమని టీఎస్ యుటిఎఫ్ నాయకులు అన్నారు.మతం అనేది అందరికీ మంచి చేస్తే మతోన్మాదం అనేది మానవాళికి నష్టదాయకమని,ఈ ఉన్మాదులను ఏ మతంలో ఉన్న ఎరిపారేయాల్సిందేనని వారు అన్నారు. ఉగ్రవాదులు భారత సరిహద్దుల్లో ఏ క్షణంలోనైనా దాడులకు తెగబడే అవకాశం ఉన్న నేపథ్యంలో నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయాలని,భారత సైన్యంలో నిరంతరం నియామకాలు జరపాలని వారు కోరారు. బలైన అమాయకుల కుటుంబాలను భారత ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని జమ్ము కాశ్మీర్లో ప్రశాంత వాతావరణం కల్పించేందుకు తక్షణమే కృషి చేయాలని అలాగే దాడికి తెగబడిన ఉగ్రవాదులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని తెలంగాణ రాష్ట్రాలకు ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్ అన్నారు.ఈ కార్యక్రమంలో గుడ్డి మల్కాపూర్ మున్సిపల్ చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరెంటోత్ గోపాల్ నాయక్,మొదినె వెంకటప్ప రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పి.జగన్నాథ శర్మ,రఘుపాల్ సుగంధ జిల్లా కార్యదర్శులు జి. భగవంతు రాజ్, బుగ్గ రాముడు, భువనేశ్వరి నరసింహులు గౌడ్, బొడ్డుపల్లి రాములయ్య, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిలిపివేత

### నిపుణుల కమిటీ సూచనలతో అధికారుల నిర్ణయం

**నాగర్‌కర్నూలు, ఏప్రిల్26(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రాన్ని కుదిపేసిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో గల్లంతైన వారి కోసం గత 63 రోజులుగా అవిశ్రాంతంగా కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇద్దరి మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ సిబ్బంది, మిగిలిన ఆరుగురి కోసం తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, టన్నెల్‌లో నిరంతరం పనిచేసిన ఎక్స్‌కవేటర్లు గురువారం బయటకు వచ్చాయి. శిథిలాల తొలగింపు దాదాపు పూర్తయినప్పటికీ, ప్రమాదకరమైన జోన్‌లో మాత్రం ఇంకా తొలగించాల్సి ఉందని అధికారులు తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు, సహాయక చర్యలను మూడు నెలల పాటు నిలిపివేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టులో ఫిబ్రవరి 22న దుర్ఘటన సంభవించిన విషయం తెలిసిందే. శ్రీశైలం ఎడమగట్టు కాలువ ఎస్ఎల్‌బీసీ)సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలను నిలిపివేయాలని సాంకేతిక కమిటీ- నిర్ణయానికి వచ్చింది. టన్నెల్ యొక్క ఇన్లెట్ వైపు నుండి 13.6 కిలోమీటర్ల తర్వాత ముందుకు వెళ్లడం సురక్షితం కాదని కమిటీ- స్పష్టం చేసింది. ఈ మేరకు, గురువారం జలసౌధలో రెవెన్యూ శాఖ (విపత్తులు) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధ్యక్షతన సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఏపీలోని ఎన్‌డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండెంట్, నేషనల్ జియోఫిజికల్ పరిశోధనా సంస్థ డైరెక్టర్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డిప్యూటీ- డైరెక్టర్, నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ భూశాస్త్రవేత్త, బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (బీఆర్‌వో) నుండి టన్నెల్ నిపుణులు పరీక్షిత్ మెహ్రా పాల్గొన్నారు. వారి సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నారు.

# విజయవాడకు బ్రాండ్ ఇమేజ్

- టైటిల్ పోటీలకు ప్రజల నుంచి అనూహ్యస్పందన
- ఎంట్రీలను మే 10 వరకు స్వీకరించాలని నిర్ణయం
- వెల్లడించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,ఏప్రిల్26(నిఘా న్యూస్):** రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే నగరమైన విజయవాడకు గుర్తింపు తెచ్చేందుకు నిర్వహించిన బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని, వినూత్న ఆలోచనలతో నూతన ఒరవడిని జతచేసి 200 మందికి పైగా తమ ఎంట్రీలను పంపారని, ఔత్సాహికులకు మరో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఎంట్రీలకు మే 10న చివరితేదీగా నిర్ధారించినట్లు జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. విజయవాడ బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీల నిర్వహణపై శనివారం జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే నగరమైన విజయవాడకు దేశ, విదేశాల పర్యాటకులను ఆకర్షించి, సరైన గుర్తింపు తెచ్చేందుకు బ్రాండ్ ఇమేజ్ - టైటిల్ పోటీ-లను నిర్వహించాలనే ఆలోచన రావడం జరిగిందన్నారు. చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచే విధంగా నగరంపై ఉన్న ఆసక్తిని, ఆలోచనలను ప్రతిబింబించేలా టైటిల్, ట్యాగ్‌లైన్‌లను సూచించాలని, ఔత్సాహికుల నుంచి ఎంట్రీలను ఈ-మెయిల్ ద్వారా పంపాలని కోరామన్నారు. దరిమిలా ఇప్పటివరకు దాదాపు 200కు పైగా ఎంట్రీ-ల ద్వారా అత్యద్భుతమైన -టైటిళ్లను, ట్యాగ్‌లైన్లను ఔత్సాహికులు సూచించారన్నారు. వాటిని పరిశీలించడంతో మరింత ఉత్సాహం పెరిగి, మరో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో మే 10వ తేదీ ఎంట్రీ-లకు చివరితేదీగా నిర్ధారించామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బ్రాండ్ -టైటిల్, ట్యాగ్‌లైన్‌ను మెయిల్ ఐడీకి పంపాలని, దీంతో పాటు పంపిన వారి పేరు, చిరునామా, మొబైల్ నంబరును తెలియజేయాలన్నారు. గడువు తేదీ అనంతరం విజయవాడ బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచేలా అత్యుత్తమమైన -టైటిల్, ట్యాగ్‌లైన్లను ఎంపిక చేయడం జరుగుతుందని, విజేతలకు ప్రశంసాపత్రం, బహుమతులతో పాటు వారికి సముచిత గుర్తింపు కల్పిస్తామన్నారు. పోటీల్లో పాల్గొని ఎంట్రీలు పంపిన ప్రతిఒక్కరికీ పార్టిసిపేషన్ సర్టిఫికేట్ అందజేయడం జరుగుతుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

# సింధూజలాల నిలిపివేత నిర్ణయం

- పాక్‌లో తీవ్ర నీటి సంక్షోభం
- తాజా పరిస్థితులపై మీమ్స్

**న్యూఢిల్లీ,ఏప్రిల్26(నిఘా న్యూస్):** పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాకిస్తాన్‌కు సింధు జలాలను సరఫరా కాకుండా నిలిపి వేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయంతో పాక్ అల్లాడుతోంది. అసలే నీటి కొరతతో అల్లాడి పోతున్న పాకిస్తాన్‌కు భారత్ నిర్ణయంతో పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. నీటి సరఫరా నిలిపి వేయడాన్ని పాకిస్తాన్ తీవ్రంగా తప్పుబట్టింది. నీటిని నిలిపివేయటం యుద్ధానికి కాలు దువ్వటమే అంటూ మండిపడింది. మొత్తానికి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించింది. అయితే, గత కొద్దిరోజుల నుంచి నీటి సరఫరా లేకపోవటంతో పాకిస్తాన్‌లోని చాలా ప్రాంతాల్లో కరువు పరిస్థితి ఏర్పడింది. తాగడానికి కూడా నీళ్లు లేకుండా అక్కడి జనం అల్లాడుతున్నారు. భారత్.. పాక్‌కు నీటి సరఫరా ఆపివేయటం, అక్కడి పరిస్థితులపై సోషల్ మీడియాలో ఫన్నీ మీమ్స్, వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి. పాకిస్తాన్‌కు చెందిన వారే ఈ మీమ్స్, వీడియోలు పోస్టు చేయటం గమనార్హం. వారిపై వారే సెటైర్లు వేసుకుంటూ ఉన్నారు. ఫైజన్ అనే పాకిస్తాన్ నెటిజన్.. నీటిని ఇవ్వాలంటూ చేతులు జోడించి వేడుకున్నాడు. చాలా మంది పాకిస్థానీలు తమ పరిస్థితిని కామెడీగా ప్రపంచానికి తెలియజేస్తున్నారు. మరికొంతమంది మాత్రం బాధపడుతూ కామెంట్లు- చేస్తున్నారు. ఇండియా పాకిస్తాన్ మీద బాంబు వేస్తే.. ఇంతటితో గొడవ ముగుస్తుందని ఓ పాకిస్తానీ నెటిజన్ కామెంట్ చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత ప్రభుత్వం పాకిస్తానీల వీసాలను రద్దు చేసిన సంగతి తెలిసిందే. సాధారణ వీసాల గడువు రేపటితో తీరనుంది. మెడికల్ వీసాల గడువు 29 వరకు ఉంది. గడువు తేదీ కంటే ముందే పాకిస్తానీలు ఇండియా వదిలి వెళ్లిపోవాలని విదేశీ వ్యవహారాల శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పాకిస్తానీలు తమ దేశానికి క్యూలు కట్టారు. సరిహద్దు దగ్గర పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. కిలోమీటర్ల వరకు లైను ఉంది. అందరూ తమ తట్టా బుట్టా సర్దుకుని పాకిస్తాన్ వెళ్లిపోతున్నారు. భారత్ తీసుకున్న నిర్ణయంతో వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# కాళేశ్వరం ముమ్మాటికీ ఎనిమిదో వింతే ?

- మూడేళ్లలోనే కట్టారు... మూడేళ్లలోనే కూలిపోయింది
- కెసిఆర్ ఎనిమిదో వింత మాటలు నిజమయ్యాయి: కోమటిరెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్26(నిఘా న్యూస్):** ప్రపంచంలో ఎనిమిదో వింత ఏదయినా ఉందంటే అది కాళేశ్వరమేనని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మూడేళ్లలో ప్రాజెక్టను కట్టి దానిని మూడేళ్లలోనే కూలేట్టు చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌దని అన్నారు. అందుకే ఇది ఎనిమిదో వింత అవుతుందని వ్యాఖ్యానించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు తాము బయట పెట్టలేదని.. వాళ్లే బయట పెట్టారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ఒక నాసిరకం ప్రాజెక్ట్ అని విమర్శించారు. శనివారంగాంధీభవన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియా సమావేశం మాట్లాడుతూ... కాళేశ్వరం తన మానస పుత్రిక అని మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. కాళేశ్వరం 8వ వింత అని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. మూడేళ్లలో నిర్మాణం, మూడేళ్లలో కూలిపోవడం 8వ వింతగా కేసీఆర్ చెప్పిందే నిజం అయ్యిందని విమర్శించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వ బాగోతం బయటపడిందని విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ అని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద ఈ ప్రాజెక్టు కట్టకుండా.. కమిషన్ల కోసం వేరే చోట ప్రాజెక్టు కట్టారని మండిపడ్డారు. త్వరలోనే బాధ్యులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్డీఎస్ఏకు ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని విచారణకు ఎందుకు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నేతలు అడుగుతున్నారని అన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ ఇచ్చిన రిపోర్ట్‌పై కేటీ-ఆర్‌కు అవగాహన లేదని, ఆయన మాట్లాడకపోవడం చాలా మంచిదని అన్నారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ నిర్మిస్తే విఫలం అవుతుందని రిటైర్డ్ ఇంజనీర్ అధికారులే చెప్పారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం కథ త్వరలోనే అందరికీ తెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం చేపట్టి మోసం చేశారన్నారు. 'తెలివున్న వారెవరైనా కాళేశ్వరం చేపడతారా? మేడిగడ్డ కుంగిపోవడం చిన్న విషయం అన్నట్లుగా మాట్లాడారు. మేడిగడ్డ, సుందిళ్ల పనికిరావని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. వాటిలో నీళ్లు నింపితే ఈపాటికే మొత్తం కొట్టుకుపోయేది. ప్రాజెక్టు నిర్మాణానికి తుమ్మిడిహట్టి సరైన ప్రాంతమని ఇంజినీర్లు చెప్పారు. తుమ్మిడిహట్టి పూర్తయితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని పక్కన పెట్టారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

## పర్యాటకరంగానికి ఊతం

### బార్ లైసెన్స్ ఫీజులు తగ్గింపు

**అమరావతి,ఏప్రిల్26(నిఘా న్యూస్):** పర్యాటకం, ఆతిథ్యరంగానికి ఊతమిచ్చేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బార్ల లైసెన్సు ఫీజు, నాన్ రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గించింది. ఏడాదికి బార్ల లైసెన్స్ ఫీజును రూ.5 లక్షలుగా నిర్ధారించింది. 3 స్టార్, పైస్థాయి హోటళ్లలో రిజిస్ట్రేషన్ ఛార్జీని రూ.66 లక్షల నుంచి రూ.25 లక్షలకు కుదించింది. నాన్ రిఫండబుల్ ఛార్జీని రూ.20 లక్షలుగా నిర్ణయించింది. ఫీజులు తగ్గించాలన్న హోటల్స్ అసోసియేషన్ విజ్ఞప్తి, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రతిపాదనల మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. స్టార్ హోటళ్లు ఉన్నచోట బార్ లైసెన్స్‌ల జారీపై నియంత్రణ లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎ-క్సై-÷-సజ్ శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబరు 1 నుంచి ఇవి అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. దీంతో బార్ అసోసియేషన్ వారు ఆనందం వ్యక్తం చేశారు. దీంతో పర్యాటక వ్యాపారం పెరుగుతుందని అన్నారు.

## వైసిపి హయాంలో అన్ని రంగాల్లో దోపిడీ

### కక్ర్ దోపిడీలో అతిపెద్ద కుంభకోణం: నిమ్మల

**పాలకొల్లు,ఏప్రిల్26(నిఘా న్యూస్):** జగన్ పాలనలో అన్ని రంగాలూ దోపిడీకి గురయ్యాయని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. గతంలో డిస్ట్రిబ్యూటరీల నుంచి మద్యం షాపుల వరకు జగనే పెట్టుకున్నారని విమర్శించారు. లిక్కర్, శాండ్ మైన్స్, భూముల దోపిడీపైనే జగన్ దృష్టి పెట్టారన్నారు. పాలకొల్లు మండలంలో మన రైతు- మన రామానాయుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రూ. కోటి విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వైసీపీ హయాంలో జరిగినంత లిక్కర్ లూటీ- మరెక్కడా జరగలేదు. తెలంగాణలో డిస్టిలరీ స్కామ్‌తో పోలిస్తే జగన్ లిక్కర్ స్కామ్ ఎవరెస్టును తాకుతుందని నిమ్మల విమర్శించారు.

## మాజీ ఇఎన్‌సి హరిరామ్ నివాసాలపై సోదాలు

### భారీగా ఆస్తులు గుర్తించిన ఎసిబి

### మర్క్యూక్ ఎమ్మార్వో కార్యాలయంలోనూ సోదాలు

**హైదరాబాద్,ఏప్రిల్26(నిఘా న్యూస్):** తెలంగాణ ఇరిగేషన్ శాఖ మాజీఇఎన్‌సి హరిరాం ఇంటిపై ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. హరిరామ్ ఇంటితో పాటు- 14చోట్ల ఉదయం 6గంటల నుంచి ఏసీబీ అధికారులు సోదాలు జరుపుతున్నారు. గడిచిన 11 గంటలుగా ఆయా ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. హరిరామ్ భార్య అనిత ఇంట్లో ఏసీబీ సోదాలు నిర్వహించింది. నీటిపారుదల శాఖలో అనిత డిప్యూటీ-ఇఇగా ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకంగా వ్యవహరించారు హరిరాం. కేందరం ఇచ్చిన నివేదిక రిపోర్ట్ ఆధారంగా ఎసిబి సోదాలు చేపట్టింది. రెండు రోజుల క్రితమే ప్రభుత్వానికి వేదిక ఇచ్చింది. నివేదికలో హరిరాంపై పలు కీలక అంశాలు ప్రస్తావించింది. కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి పాల్పడ్డట్లు-ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇరిగేషన్ శాఖ మాజీ ఈఎన్సి హరీరాం భారీగా ఆస్తులు కూడ పెట్టినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. గజ్వేల్ లో 30 ఎకరాల్లో ఫామ్ హౌస్, హైదరాబాదులో లగ్జరీ ప్లాట్లు- గుర్తించింది ఏసీబీ.. గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. గజ్వేల్ నియోజకవర్గం మార్క్యూక్ లో 30 నుంచి 100 ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఆధారాలపై మర్కుక్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు నిర్వహించింది.

## మావోయిస్టులతో చర్చలు జరపండి

### కేంద్రానికి సిపిఐ నేత కూనంనేని వినతి

**హైదరాబాద్,ఏప్రిల్26(నిఘా న్యూస్):** శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు పదే పదే ప్రతిపాదనలు పంపిస్తున్నప్పటికీ ఛత్తీస్ ఘడ్ సరిహద్దులోని కర్రెగుట్టలో భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహించడం సమంజసం కాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు అన్నారు. తక్షణమే కర్రెగుట్ట అడవులలో కూంబింగ్ నిలిపివేసి.. మావోయిస్టులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చలకు అంగీకరించాలని డిమాండ్ చేశారు. వేలాది మంది సాయుధ బలగాలు చుట్టు-ముట్టి మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా మారణ హోమం చేయడం సరైన చర్య కాదని ఎమ్మెల్యే కూనంనేని అన్నారు. ఇక, అణచివేత ఒక్కటే మార్గం కాదని వాటిని చర్చల ద్వారా పరిష్కరించాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. తాము శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు మరోసారి చేసిన ప్రతిపాదనను పెడచెవిన పెట్టడం శ్రేయస్కరం కాదని సూచించారు. ఇప్పటికే మావోయిస్టులు పదుల సంఖ్యలో హతమైనట్లు-వార్తలు వస్తున్నాయి.. అలాగే, సాయుధ బలగాలు వడదెబ్బకు గురైనట్లు- సమాచారం వస్తుంది.. వీటన్నింటిని పరిగణలోకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలని కూనంనేని విజ్ఞప్తి చేశారు.

## వరంగల్ సభకు 25 అంబాసిడర్ కార్లతో ర్యాలీ

### జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,ఏప్రిల్26(నిఘా న్యూస్): బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల నేపథ్యంలో శేరిలింగంపల్లి నుండి వరంగల్ ఎల్కతుర్తికి 25 అంబాసిడర్ కార్లు బయల్దేరాయి. ఈ అంబాసిడర్ కార్ల శ్రేణిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో జరిగింది. బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా, వినూత్నంగా 25 అంబాసిడర్ కార్లను గులాబీ రంగుతో ఆకర్షణీయంగా ఏర్పాటు-చేసిన శేరిలింగంపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రవి యాదవ్‌ను ఎమ్మెల్సీ కవిత అభినందించారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తు అయినటు-వంటి అంబాసిడర్ కారును గులాబీమయం చేసి.. 25 కార్లతో ఎల్కతుర్తి సభా ప్రాంగణానికి బయలుదేరిన రవి యాదవ్‌కు కవిత శుభాకాంక్షలు తెలియజేశారు.

# టెర్రరిజాన్ని మతంతో ముడి పెట్టవద్దు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని





**ఖమ్మం, ఏప్రిల్ 26(నిఘా న్యూస్):** ఉన్మాదం దేశానికి ప్రమాదకరమని దేశ భవిష్యత్తుకు అది గొడ్డలి పెట్టుగా మారనుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఉన్మాదానికి, టెర్రరిజానికి మతం ప్రాధాన్యత కాదని అలజడి సృష్టించడం ప్రజలను హింసించడమే దాని లక్ష్యమని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీలో ఖమ్మం నగరానికి చెందిన వరద నర్సింహారావు సహా వందలాది మంది సిపిఐలో చేరారు. ఈ సందర్భంగా ఖమ్మం ముస్తఫానగర్ సెంటర్ నుంచి అల్లిపురం రోడ్డులోని బహిరంగ సభా స్థలి వరకు డప్పు, కోలాట దళాలు వందలాది మంది కార్యకర్తలతో ప్రదర్శన నిర్వహించారు. సిపిఐ నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా అధ్యక్షతన జరిగిన సభలో సాంబశివరావు మాట్లాడుతూ, ఉన్మాదులకు మతం లేదని గతంలో అనేక మంది ప్రముఖులను హతమార్చిన విషయంలోనూ ఇది రుజువైందన్నారు. టెర్రరిజం విషయంలో ఒక మతాన్ని బూసిగా చూపడం సరి కాదన్నారు. టెర్రరిస్టు దాడిని అంచన వేయడంలోనూ, అడ్డుకోవడంలోనూ వైఫల్యం చెందిన తర్వాత దేశ ప్రజల ఆలోచనలను మళ్లించే రీతిలో మోడీ, అమిత్ లాంటి నేతలు ప్రకటనలు చేస్తున్నారని ఇది సరి కాదని ఆయన స్పష్టం చేశారు. విభిన్న మతాల, కులాల, భాషల సమ్మిళితమైన భారతదేశంలో ఏకపక్ష విధానాలు దేశ విచ్చిన్నానికి దారితీస్తాయని ఆయన హెచ్చరించారు. ఉన్మాద మూరు?ల చేష్టలను ఒక మతానికి, ప్రాంతానికి ముడి పెట్టడం సరికాదన్నారు. పహల్గాం ఘటనలో ముస్లిం టెర్రరిస్టులు కాల్చి చంపితే అదే ఘటనలో గాయపడిన వారికి అనేక మందికి ముస్లింలు సేవలు అందించి ప్రాణాలు కాపాడారన్న విషయాన్ని గుర్తెరగాలన్నారు. ప్రజలను విస్మరించి పాలన చేస్తున్న మోడీ తన అనుకూలురైన సంస్థల అధిపతులకు మేలు చేస్తున్నారన్నారు. కమ్యూనిస్టుల అవసరం ఈ దేశంలో పెరుగుతుందన్నారు. లౌకిక, ప్రజాస్వామిక వాదులు కమ్యూనిస్టుల అవసరాలను గుర్తిస్తున్నారని ఈ దేశ ప్రజలు కమ్యూనిస్టుల అవసరాన్ని గుర్తించిన నాడు ప్రజా వ్యతిరేకులకు గుణపాఠం తప్పదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని తిరిగి ప్రజల విశ్వాసం పొందాల్సిన అవసరం పాలకులకు ఉందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పేదల పక్షాన పోరాడుతుందని ప్రజల సంక్షేమమే కమ్యూనిస్టుల లక్ష్యమన్నారు. రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని దీనిపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలన్నారు. కమ్యూనిస్టులకు మాత్రమే దేశ ప్రజలను చైతన్యపరిచే శక్తి ఉందని ప్రజలు చైతన్యవంతులైతే టెర్రరిజం -మూలాలు ఉండవని కూనంనేని తెలిపారు. నిరంతరం ప్రజల చైతన్యం కోసం, హక్కుల కోసం, సమస్యల పరిష్కారంకోసం కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందన్నారు. రాజకీయాలు కలుషితం అవుతున్నాయని ఫిరాయింపు దారులు పెరిగి ప్రజల మనోభావాలను హేళన చేస్తున్నారన్నారు. కమ్యూనిస్టు పార్టీకి ద్రోహం చేసిన ఎవరిని వదిలేది లేదన్నారు. అధికారం శాశ్వతం కాదని ప్రజల పక్షాన పనిచేయడమే అతి గొప్ప అధికారమని ఆయన తెలిపారు. వరద నర్సింహారావు సహా వందలాది మందికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నగర సహాయ కార్యదర్శి పగడాల మల్లేష్ ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, వరద నర్సింహారావు తదితరులు ప్రసంగించగా ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, మహ్మద్ సలాం, తోట రామాంజనేయులు, మిడికంటి వెంకటరెడ్డి, ఏపూరి రవీంద్రబాబు, మేకల శ్రీనివాసరావు, సాంబశివరెడ్డి, ఏనుగు గాంధీ, నూనె శశిధర్, తాటి నిర్మల, బోడా వీరన్న, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు నానబాలరామకృష్ణ, ఇటికాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ముస్తఫానగర్ సెంటర్ నుంచి అల్లిపురం రోడ్డులోని బహిరంగ సభాస్థలి వరకు భారీ బహిరంగ సభ జరిగింది. డప్పు, కళా నృత్యాలు, కోలాటం దళాలు నగర ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం జెండా. ఊపి ర్యాలీని ప్రారంభించారు. అగ్రభాగాన సిపిఐ జిల్లా నాయకత్వం నడవగా పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రదర్శనలో పాల్గొన్నారు.







## బిఆర్ఎస్ సభకు సర్వం సిద్ధం



**వరంగల్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** వరంగల్ ఎల్కతుర్తి లో 1,213 ఎకరాల్లో రజతోత్సవ సభ ఏర్పాట్లు 154 ఎకరాల్లో మహాసభ ప్రాంగణం 500 మంది కూర్చునేలా ప్రధాన వేదిక 1,059 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు10 లక్షల వాటర్ బాటిళు 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు వివిధ రూట్లలో 6 అంబులెన్స్‌లు పరిసరాల్లో 12 వైద్య శిబిరాలు 1,200 తాత్కాలిక మరుగు దొడ్లు పార్కింగ్ నిర్వహణకు 2,000 మంది వాలంటీర్లు. లక్షలాదిగా తరలివచ్చే జనానికి, అందుకు తగ్గట్టుగానే తాత్కాలిక వసతి సౌకర్యాలు సిద్ధమయ్యాయి. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి రైతులు స్వచ్ఛందంగా ఇచ్చిన 1,213 ఎకరాల్లో రజతోత్సవ సభ కోసం బీఆర్ఎస్ పార్టీ ఘనంగా ఏర్పాట్లు చేసింది. మహాసభ ప్రాంగణాన్ని 154 ఎకరాల్లో సిద్ధం చేసింది. 500 మంది కూర్చునేలా గులాబీ రంగులతో వేదికను తీర్చిదిద్దారు. వేదిక పక్కనే కళాకారుల ఆట-పాట కోసం ప్రత్యేకంగా మరో స్టేజ్ ను ఏర్పాటుచేశారు. ఇక ఎల్కతుర్తికి వచ్చే అన్ని రోడ్డు మార్గాల్లో చెత్తను, ముళ్ళచెట్లను తొలగించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు. ప్రతి రోడ్డుకు ఇరువైపులా మొరం పోసి చదును చేశారు. ఇక సభకోసం రాష్ట్రంలోని నలుమూలల నుంచి దాదాపు 50 వేల వాహనాల వస్తాయని అంచనా వేస్తున్నారు. పార్కింగ్ కోసం 1,059 ఎకరాలను కేటాయించారు. వీఐపీ వాహనాల కోసం సభావేదిక ఎడమ భాగం, వెనుక భాగంలో పార్కింగ్‌ను ఏర్పాటుచేశారు. సభకు వచ్చే ప్రజల కోసం లక్షకు పైగా కుర్చీలను ఏర్పాటు వేశారు. మహిళల కోసం ప్రత్యేక కుర్చీలు వేసి బారికేడ్లు పెట్టారు. లైట్లు, ఎల్ఈడీల కోసం 200 భారీ జనరేటర్లను ఏర్పాటుచేశారు కేసీఆర్ అందరికీ స్పష్టంగా కనిపించేలా 20 నుండి 50 సైజుతో కూడిన 23 ఎల్ఈడీ భారీ స్క్రీన్లు, భారీ సౌండ్ సిస్టంను చుట్టుపక్కల ఏర్పాటుచేశారు.








### రావి నారాయణరెడ్డి కాలనీలో

## వంద గుడిసెలు దగ్ధం



**అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 26(నిఘా న్యూస్)** పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి కుంట్లూరు రావినరాయణ రెడ్డి కాలనీలోని గుడిసెలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రావి నారాయణరెడ్డి కాలనీలో పేదలు వేసుకుని ఉంటున్న గుడిసెలలో మంటలు అంటుకుని ఒక్కసారిగా వ్యాపించాయి. దీంతో గుడిసెల నుండి జనాలు కేకలు వేస్తూ పరుగులు తీశారు. సిలిండర్ పేలడంతో భారీ శబ్దాలు వస్తున్నాయి. మంటలను ఆపేందుకు ఫైర్ ఇంజన్ లు ఘటన స్థలానికి చేరుకున్నాయి. సుమారు 100 గుడిసెల వరకు మంటలు అంటుకొని కాలి బూడిదయాయి.

## వరంగల్ తూర్పులో కార్పొరేటర్ల కబ్జాలు



**వరంగల్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):** అసైన్డ్ ల్యాండ్ కబ్జా చేస్తున్న ఇద్దరు కార్పొరేటర్లు కబ్జాకు కాదేది అడ్డు అన్నట్లు ఉంది. ఆ ఇద్దరు యువ కార్పొరేటర్ల తీరు వరంగల్ తూర్పు పరిధిలోని ఇద్దరు కార్పొరేటర్లు కలిసి నగరంలో ఉన్న అసైన్డ్ భూమిని పట్టపగలే కబ్జా చేస్తున్న అడిగే నాధుడే లేడా అని ప్రశ్నిస్తున్న ప్రజలు. సర్వే నంబర్ 199, 7లలో ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూమిని కబ్జా చేయాలనే ప్రయత్నం జాగాను క్లీన్ చేయడానికి లోకల్ రౌడీలను ముందు పెట్టి నడిపిస్తున్న ఇద్దరు కార్పొరేటర్లు. పోలీసులు, మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందన లేదంటున్న బాధితులు. అసైన్డ్ భూములలో పేద ప్రజలకు గతంలో పట్టాలు ఇచ్చిన అప్పటి ఎమ్మెల్యే దోనెపూడి రమేష్ బాబు అందజేసిన పట్టాలు చేత పట్టుకొని లబో దిబో అంటున్న పేద ప్రజలు. కోట్ల రూపాయల విలువ చేసే 1200 గజాల అసైన్డ్ జాగా దర్జాగా కబ్జా చేస్తున్నారు. ఈ విషయమై ఎవరికి చెప్పాలో తెలియని పరిస్థితిలో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తపరిచారు. ఇద్దరు కార్పొరేటర్లు కలిసి చేస్తున్న తతంగం జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని బాధితుల ఆవేదన వ్యక్తం చేశారు.











Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com